స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 105 | బుధవారం, 2 సెప్టెంబర్, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 105 | WEDNESDAY, SEPTEMBER 2, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## ఆర్మీ కోటలో దొంగలు?

- సికింద్రాబాద్ మద్రాస్ రెజిమెంట్‌లో ఆయుధాల చోరీ!
- 4 ఏకే రైఫిళ్లు, ఒక ఇన్సాస్ రైఫిల్, ఆరు పిస్టళ్లు చోరీ అయినట్టు సమాచారం
- కట్టుదిట్టమైన భద్రత ఉన్నా రైఫిళ్లు మాయమైనట్లు సమాచారం
- దర్యాప్తునకు రంగంలోకి బొల్లారం పోలీసులు

2

# హస్తినలో మంతనాలు



## ఢిల్లీలో కెసి వేణుగోపాల్‌తో సీఎం రేవంత్ భేటీ

- తాజా రాజకీయ పరిణామాలు, మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ, వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై చర్చించినట్లు సమాచారం పై చర్చ!
- మంత్రి కొండా సురేఖ, చిన్నారెడ్డి అంశంపైనా చర్చించినట్లు సమాచారం



న్యూఢిల్లీ: ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. రాష్ట్రంలో ఇటీవలి రాజకీయ పరిమాణాలపై ఇరువురి మధ్య కీలక చర్చ జరిగినట్లు సమాచారం. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ, నామినేటెడ్ పోస్టుల భర్తీ అంశాలపై వీరిద్దరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. మంత్రి కొండా సురేఖ, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డికి క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసులు, వారు ఇచ్చిన వివరణ తదితర అంశాలపై కేసీ వేణుగోపాల్‌తో రేవంత్ చర్చించినట్లు తెలుస్తోంది. కేసీ వేణుగోపాల్‌తో గంటకుపైగా రేవంత్‌రెడ్డి సమావేశం జరిగింది. రాష్ట్రంలో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై చర్చించినట్లు సమాచారం.

### మంత్రి కొండా సురేఖకు అధిష్ఠానం పిలుపు

మరోవైపు ఇవాళ మంత్రి కొండా సురేఖను కాంగ్రెస్ అధిష్ఠానం ఢిల్లీకి పిలవడంతో ఆమె హుటాహుటిన వెళ్లారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సురేఖ భేటీ కానున్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అపాయింట్‌మెంట్‌ను కూడా మంత్రి కోరారు. ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ కూడా చేరుకున్నారు. ఢిల్లీలో కొండా సురేఖతో పాటు మంత్రులు ఉత్తమ్, తుమ్మల, స్పీకర్ ప్రసాద్ కుమార్ ఉన్నారు. ఇవాళ రాత్రి లేదా రేపు ఉదయం ఢిల్లీకి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెళ్లనున్నారు.

## గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా హైదరాబాద్

- అంతర్జాతీయ వర్సిటీల రాకతో ప్రపంచస్థాయి విద్య
- 'ఎక్స్' వేదికగా సిఎం రేవంత్‌రెడ్డి పోస్ట్

హైదరాబాద్, సెప్టెంబర్ 1 (వార్త వేదిక సూర్య): హైదరాబాద్‌ను గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వం లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర యువతకు ప్రపంచస్థాయి విద్య అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి పోస్టు పెట్టారు. హార్వర్డ్ యనివర్సిటీ కూడా తెలంగాణలో కోర్సులు, ప్రోగ్రామ్‌లకు ఆసక్తి చూపిస్తోందని తెలిపారు. హైదరాబాద్‌లో మిగతా 2లో..

# స్వదేశీ నినాదంతో ముందుకు సాగండి

- బంగారాన్ని అనవసరంగా కొనకండి
- డెస్టినేషన్ పేరుతో విదేశాల్లో పెళ్లిళ్లకు దూరం కండి
- దేశప్రజల సమిష్టి కృషితోనే జిడిపి వృద్దిరేటు
- దేశ జీడీపీ 7.8 శాతం మేర వృద్ధి సాధించడం గర్వకారణం
- ఇన్‌స్టా వేదికగా ప్రధాని మోడీ దేశ ప్రజలకు అభినందనలు



న్యూఢిల్లీ : భారత్ సాధించిన వృద్ధి రేటు దేశ సమష్టి శక్తికి నిదర్శనమని భారత ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. నిరాశావాదులు మాత్రం తమ అసత్యాలను వ్యాప్తి చేస్తూనే ఉన్నారని విమర్శించారు. యుద్ధాలు, సరఫరా వ్యవస్థల్లో అడ్డంకుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా గడ్డు పరిస్థితులు నెలకొన్నప్పటికీ భారత్ మెరుగైన వృద్ధి రేటు సాధించిందని చెప్పారు. ఈ ఏడాది ఏప్రిల్‌-జూన్ త్రైమాసికంలో భారత దేశ జీడీపీ ఏకంగా 7.8 శాతం మేర వృద్ధి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రధాని మోదీ దేశ ప్రజలకు అభినందనలు చెప్పారు. 7.8 శాతం వృద్ధి రేటు నమోదవడంతో దేశవ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతోందన్నారు. దేశ ప్రజల పట్టుదల, శక్తి సామర్థ్యాలు గొప్పవని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా గడ్డు పరిస్థితులు నెలకొన్నా భారత్ వృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు. భారత దేశ ప్రగతిని ఇలాగే కొనసాగించాల్సిన అవసరం ఉందని కూడా ప్రధాని చెప్పారు. ఆత్మనిర్భరత సాధించడం అవసరమని మరోసారి చెప్పారు. స్వదేశీ వస్తువులకు దేశ ప్రజలు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అనవసర విదేశీ పర్యటనలు, బంగారం కొనుగోళ్లు వద్దని అన్నారు. విదేశీ మారకనిల్వల పొదుపు కోసం భారత్‌లోనే వివాహాది శుభకార్యాలు జరుపుకోవాలని సూచరించారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు అభినందనలు తెలిపిన ఆయన.. గతంలో చేసిన విజ్ఞప్తినే మరోసారి గుర్తుచేశారు. స్వదేశీ వస్తువులనే కొనుగోలు చేయాలని, విదేశీ ప్రయాణాలు వద్దని, అవసరం లేకుండా బంగారం కొనొద్దని మరోసారి కోరారు. ప్రస్తుతం కిర్గిస్థాన్ పర్యటనలో ఉన్న ఆయన ఈ మేరకు ఇన్‌స్టా వీడియో విడుదల చేశారు. దేశ ప్రజలకు అభినందనలు. 7.8? వృద్ధి గొప్ప విషయం. ప్రజల సంకల్ప బలం, కృషికి ఇది నిదర్శనం. ప్రపంచం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో భారత్ ఈ అసాధారణ ఘనతను దక్కించుకుంది. ప్రపంచం యుద్ధంలో మునిగిపోయింది. ఎటుచూసినా యుద్ధ వార్తలే.. మిగతా 2లో..



## కల్యాణలక్ష్మిపై ప్రభుత్వానికి ఊరట

- సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టేను కొట్టివేసిన ధర్మాసనం
- ఇది ప్రజాప్రయోజన వ్యాజ్యం కాదని వ్యాఖ్య
- ఏజీ వాదనలను ఏకీభవించని హైకోర్టు
- స్టే ఎత్తివేయాలని ఆదేశాలు జారీ

2లో..



## కొత్తగూడెం ఎయిర్‌పోర్టుపై 7న క్షేత్రస్థాయి పరిశీలన

- 4 లేదా 5ప్రత్యామ్నాయ స్థలాలను పరిశీలించనున్న కేంద్ర బృందం
- సాంకేతిక నివేదిక అనంతరం తదుపరి చర్యలు
- మంత్రి తుమ్మలకు రామ్మోహన్ నాయుడి హామీ

న్యూఢిల్లీ: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు ప్రతిపాదనకు సంబంధించి నాలుగు నుంచి ఐదు ప్రత్యామ్నాయ స్థలాలను పరిశీలించేందుకు కేంద్ర సాంకేతిక బృందం సెప్టెంబర్ 7న తెలంగాణలో పర్యటించనుంది. న్యూఢిల్లీలో మంగళవారం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ మిగతా 2లో..

# నీట్ నిరసనకారులకు ఊరట

- ఎఫ్ఐఆర్‌లు రద్దు చేసిన సుప్రీంకోర్టు
- కేంద్రం హామీల నేపథ్యంలో సీజేపీ కీలక నిర్ణయం
- సెప్టెంబర్ 5 ఆందోళన విరమిస్తున్నట్లు ప్రకటన





న్యూఢిల్లీ: నీట్ పేపర్ లీకేజీపై జంతర్ మంతర్ వద్ద సీజేపీ నాయకత్వంలో నిరసనలు జరిగిన విషయం తెలిసిందే. నీట్ ఆందోళనకారులపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను రద్దు చేసుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని కేంద్రం మంగళవారం సుప్రీంకోర్టుకు తెలిపింది. జులై 20నుంచి 25మధ్య దేశవ్యాప్తంగా నమోదైన ఎఫ్ఐఆర్‌లను రద్దు చేయడానికి ఉన్న ప్రత్యేక అధికారాలను ఉపయోగించాలని సుప్రీంకోర్టును అభ్యర్థించింది. అంతేకాదు బలవన్మరణానికి పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు మూడు నెలల్లోగా పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) సెప్టెంబర్ 5న చేపట్టదలచిన ఆందోళనను విరమించుకుంటున్నట్లు సుప్రీంకోర్టుకు తెలిపింది. ఈ కేసు విచారణ సందర్భంగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన వాదనలు వినిపించారు. దేశవ్యా ప్తంగా జులై 20-25 మధ్య నీట్ నిరసనకా రులపై నమోదు అయిన అన్ని ఎఫ్ఐఆర్‌లను మూసివేయడానికి సుప్రీంకోర్టుకు ఉన్న అధికా రాలను ఉపయోగించాలని కోరారు. నీట్ నిరసనకారులకు, సీజేపీ నాయకులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు కేంద్రం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అలాగే నీట్ పరీక్ష రద్దు తర్వాత బలవన్మరణానికి పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు పరిహారం అందించ డానికి కేంద్రం సిద్ధంగా ఉందని ధర్మాసనానికి తెలిపారు. అయితే ఇందుకు సంబంధించిన విధివిధానాలను ఖరారు చేసేందుకు 3 నెలల సమయం కావాలని మెహతా మిగతా 2లో..

## రాంచందర్‌రావు హౌస్ అరెస్ట్

- కాంగ్రెస్ సర్కార్‌పై మండిపడ్డ బిజెపి శ్రేణులు కాంగ్రెస్
- అరాచకానికి పాల్పడుతోంది
- అందుకు రాంచందర్‌రావు అరెస్టే నిదర్శనం
- కాంగ్రెస్‌కి ప్రజలే తగిన బుద్ధి చెబుతారు
- బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్



హైదరాబాద్, సెప్టెంబర్ 1 (వార్త వేదిక సూర్య): భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు తార్నాకలోని ఆయన నివాసంలో పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. భాజపా నల్గొండ జిల్లా అధ్యక్షుడి నివాసానికి వెళ్లనున్నట్టు ప్రకటించడంతో ఆయన్ను గృహనిర్బంధం చేసినట్టు పోలీసులు తెలిపారు. నల్గొండ జిల్లాలో భాజపా, కాంగ్రెస్ శ్రేణుల మధ్య పరస్పరం దాడులు జరిగాయి. నల్గొండలో మంత్రి కోమటిరెడ్డి కార్యాలయంపై మిగతా 2లో..

## పర్యావరణహితంగా గణేశ్ ఉత్సవాలు

- ఉత్సవ కమిటీకి మంత్రి పొన్నం విజ్ఞప్తి
- గణేశ్ ఉత్సవాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష
- మట్టి వినాయక విగ్రహాలే వాడి పర్యావరణాన్ని కాపాడాలని విజ్ఞప్తి
- హాజరైన డీజీపీ సీవీ ఆనంద్, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్



హైదరాబాద్, సెప్టెంబర్ 1 (వార్త వేదిక సూర్య): హైదరాబాద్ నగరంలో గణేశ్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖలూ సమన్వయంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. నగరంలో గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్ అందిస్తామని వెల్లడించారు. భక్తులంతా మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని ఆయన కోరారు. భాగ్యనగరంలో సెప్టెంబర్ 14 నుంచి 25 వరకు జరగనున్న గణేశ్ ఉత్సవాలపై జూబ్లీహిల్స్‌లోని ఎంసీహెచ్ఆర్డీలో హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ మిగతా 2లో..



## కెసిఆర్‌కు ఎదురొచ్చే దమ్ముందా?

- కెసిఆర్ అంటే అనుక్షణం భయంతో చస్తున్న రేవంత్
- ఆంధ్రాకు నీరు తరలిస్తున్నా అడ్డుకోని అసమర్థ సిఎం
- మీడియా సమావేశంలో మండిపడ్డ జగదీశ్ రెడ్డి
- మిర్యాలగూడ సభ నిర్వహించి తీరుతామని వెల్లడి

2లో..

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 105
బుధవారం
2 సెప్టెంబర్, 2026

# రాంచంద్రరావు హౌస్ అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

భాజపా కార్యకర్తలు కోడిగుడ్ల దాడి చేయగా.. భాజపా నల్గొండ జిల్లా అధ్యక్షుడు వర్షిత్ రెడ్డి నివాసంపై కాంగ్రెస్ శ్రేణులు దాడి చేశారు. దీంతో పట్టణంలో ఉద్రిక్తత ఏర్పడిం ది. ఈ క్రమంలో నల్లగొండ వెళ్లేందుకు రామ చంద్రరావు బయలుదేరగా పోలీసులు అడ్డు కున్నారు. ఈ ఘటనపై బిజెపి శ్రేణులు మండి పడ్డాయి. అలాగే కేంద్రమంత్రి బండి సంజ య్ కూడా పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్‌కి ప్రజలు బుద్ధి చెబుతారు: నితిన్ నబీన్

న్యూఢిల్లీ: తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావును పోలీసులు అరెస్టు చేయడాన్ని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ తీవ్రస్థాయిలో తప్పుబట్టారు. ఈ అణచివేత చర్య కాంగ్రెస్ ప్రభుత్వ దివాలా కోరుతనానికి, నియంతృత్వ వైఖరికి అద్దం పడుతోందని మండిపడ్డారు. కాంగ్రెస్ కార్యక ర్తల దాడికి గురైన నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళుతున్న రాంచందర్ రావును పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేయడం అత్యంత హేయమని నితిన్ నబీన్ అన్నారు. కాంగ్రెస్ శ్రేణులు భౌతిక దాడులు, అరాచకా లకు పాల్పడుతున్నప్పుడు ప్రేక్షక పాత్ర వ హించిన పోలీసు యంత్రాంగం... బాధితుల కు అండగా నిలిచేందుకు వెళుతున్న ప్రతిపక్ష నేతలను అరెస్ట్ చేయడం ఏ రకమైన ప్రజా స్వామ్యమని ప్రశ్నించారు. రాజ్యాంగ పరిరక్ష ణ గురించి కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ చెప్పే మాటలన్నీ కేవలం ప్రజలను మభ్యపెట్టే నాటకాలని దుయ్యబట్టారు. కాం గ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న ఈ దౌర్జన్యాలు, ప్రతిపక్షాలపై దాడులకు తెలంగాణ ప్రజలు రాబోయే రోజుల్లో తగిన రీతిలో బుద్ధి చెబుతారని నితిన్ నబీన్ హెచ్చరించారు. రాంచందర్‌రావు కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను యనివర్సిటీ ఆఫ్ లండన్, నార్తఈస్టర్న్ యనివర్సిటీ ఏర్పాటు చేయనుందని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. హార్వర్డ్ యనివర్సిటీ కూడా తెలంగాణ లో కోర్సులు, ప్రోగ్రామ్‌లను ఏర్పాటు చేయ డానికి ఆసక్తి చూపిస్తోందని చెప్పుకొచ్చారు. ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, ఇంపీరియల్ కాలేజ్‌తో చర్చలు సానుకూలంగా జరిగాయని వివరిం చారు. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌తో నూ సానుకూల ఫలితాలు వచ్చాయని తెలిపా రు. ఎంఐటి, అమెరికాలోని ఇతర ప్రముఖ విశ్వవిద్యాలయాల తోనూ చర్చలు ఫలప్రదమయ్యాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. సంయుక్త పరిశోధనలు, సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ఓ ప్రణాళిక రచిస్తున్నామన్నారు. ప్రొఫెషనల్స్ కోసం ప్రత్యేక కోర్సులు, సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రపంచ విద్యా శక్తికేంద్రంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# పర్యావరణహితంగా గణేశ్ ఉత్సవాలు నిర్వహించుకోండి

(మొదటి పేజీ తరువాయి)

సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణేశ్ మండపాల వద్ద శానిటేషన్, భద్రత, సాంస్కృతిక కార్యక్రమాలకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఉన్నతాధికారులు, భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితితో సమావేశం జరిగిందని.. ఉత్సవాలు ప్రశాంతంగా జరగడంపై చర్చించి నట్లు చెప్పారు. సామహిక ఉత్సవాలు జరిగే లా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

గణేశ్ మండపాల నిర్వహణ, శానిటేషన్, భద్రత, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటుపై చర్చించామన్నారు. భక్తులకు మొక్కల పంపిణీ చేయాలని, చేనేత కండువాలు వాడాలని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితిని కోరామన్నారు. మట్టి వినాయకులను వాడి... పర్యావ రణాన్ని కాపాడాలని మంత్రి పిలుపునిచ్చారు. బోనాల ఉత్సవాల సమయంలో మంచి వర్షా లు కురవాలని అన్ని ఆలయాల్లో పూజలు చేసినట్లు తెలిపారు. వినాయక మండపాల్లో ఎల్‌నినో కష్టాల నుంచి గట్టెక్కించి.. మంచి వ ర్షాలు కురవాలని పూజలు చేయాలని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితికి ప్రభుత్వం నుంచి సూచించామన్నారు. కోర్టులను గౌరవి స్తూనే ఉత్సవాలు జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రజలే స్వచ్ఛందంగా ఉత్సవాలు జరుపుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

# కల్యాణలక్ష్మిపై ప్రభుత్వానికి ఊరట

హైదరాబాద్, సెప్టెంబర్ 1 (వార్త వేదిక సూర్య):

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో ఊరట లభించింది. పథకాల అమలుపై సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టేను సీజే ధర్మాసనం రద్దు చేసింది. పథకాలపై స్టే విధించడాన్ని సవాల్‌చేస్తూ ప్రభుత్వం దాఖలుచేసిన అప్పీలుపై హైకోర్టు మంగళవారం విచారణ చేపట్టింది. ఈ పథకాల నిమిత్తం ప్రభుత్వం 2014 నుంచి జారీ చేసిన 8 జీవోలను సవాల్‌చేస్తూ న్యాయవాది విజయ్‌గోపాల్ వ్యక్తిగత హోదాలో దాఖలు చేసిన పిటిషన్‌లో ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకపోవడంతో పథకాల అమలును నిలిపివేస్తూ సింగిల్ జడ్జి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ 2014 నుంచి అమలవుతున్న సంక్షేమ పథకాలపై పిటిషన్ దాఖలైందన్నారు. ఈ పథకాల అమలు.. పిటిషనర్‌పై ఎలాంటి ప్రభావం చూపడంలేదని, అతని హక్కులకూ భంగం వాటిల్లలేదని, అంతేకాకుండా పథకం లబ్దిదారు కూడా కాదన్నారు. ఇది ప్రజాప్రయోజన వ్యాజ్యం కాదని పేర్కొన్నారు. షాదీ ముబారక్ లాంటి పథకాన్ని సుప్రీంకోర్టు అనుమతించిందని, అలాంటిదే కల్యాణలక్ష్మి పథకమన్నారు. ఈ పిటిషన్ సింగిల్ జడ్జి వద్ద విచారణార్హం కాదని, ప్రభుత్వ విధాన నిర్ణయాలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించే పరిధి ఈ డివిజన్ బెంచ్‌కు ఉందన్నారు. పథకం అమలుపై ఉన్న మధ్యంతర ఉత్తర్వులను ఎత్తివేయాలని కోరారు. ఏజీ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం.. స్టేను ఎత్తివేస్తూ ఆదేశాలు జారీ చేసింది.

# కొత్తగూడెం ఎయిర్‌పోర్టుపై 7న క్షేత్రస్థాయి పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

నాయుడితో సమావేశమైన అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ విషయాన్ని వెల్లడించారు. గతంలో పరిశీలించిన రెండు స్థలాలు సాంకేతిక కారణాలతో విమానాశ్రయ నిర్మాణానికి అనుకూలంగా లేవని తేలడంతో, తాజాగా నాలుగు నుంచి ఐదు ప్రత్యామ్నాయ స్థలాలను గుర్తించినట్లు మంత్రి తెలిపారు. ఈ స్థలాల్లోని భౌగోళిక, వాతావరణ పరిస్థితులతోపాటు విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన సాంకేతిక సాధ్యాసాధ్యాలను కేంద్ర బృందం క్షేత్రస్థాయిలో పరిశీలిస్తుందని చెప్పారు. కేంద్ర సాంకేతిక బృందం నివేదిక అనుకూలంగా వచ్చిన అనంతరం కొత్తగూడెం విమానాశ్రయం ఏర్పాటుకు అవసరమైన తదుపరి చర్యలను కేంద్ర ప్రభుత్వం చేపడుతుందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. తెలంగాణలోని మామునూరు (వరంగల్), ఆదిలాబాద్ విమానాశ్రయాల ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 2న కేంద్ర ప్రభుత్వంతో చర్చించే అవకాశం ఉందని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తండ్రి, దివంగత ఎర్రన్నాయుడు తన చిరకాల మిత్రుడని మంత్రి తుమ్మల గుర్తుచేసుకున్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఉన్న ఈ ప్రాంత ప్రాధాన్యాన్ని, జిల్లా ప్రజలకు విమానాశ్రయం అవసరాన్ని కేంద్ర మంత్రికి వివరించినట్లు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల దీర్ఘకాల ఆకాంక్షను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లాను. నా విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి, వెంటనే కేంద్ర సాంకేతిక బృందాన్ని పంపేందుకు చర్యలు చేపట్టిన కేంద్ర మంత్రి శ్రీ రామ్మోహన్ నాయుడికి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు' అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# ఆగస్టులో జీఎస్టీ వసూళ్ల జోరు..

- గతేడాదితో పోల్చితే 14.8 శాతం అధికం
- తాత్కాలిక గణాంకాలు విడుదల

న్యూఢిల్లీ: దేశ ఆర్థిక వ్యవస్థ స్థిరంగా వృద్ధి చెందుతున్నదనడానికి సంకేతంగా వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు మరోసారి ఆశాజనకంగా నమోదయ్యాయి. ఆగస్టు నెలకు గాను జీఎస్టీ ద్వారా ప్రభుత్వానికి రూ.1,99,853 కోట్ల భారీ ఆదాయం సమకూరింది. గతేడాది ఇదే నెలతో పోలిస్తే ఇది 14.8 శాతం అధికం. ముఖ్యంగా దిగుమతులపై పన్నుల వసూళ్లు గణనీయంగా పెరగడమే ఈ వృద్ధికి ప్రధాన కారణంగా నిలిచింది. ఈ మేరకు నేడు కేంద్ర ప్రభుత్వం తాత్కాలిక గణాంకాలను విడుదల చేసింది. గత ఏడాది ఆగస్టులో జీఎస్టీ వసూళ్లు రూ.1,74,116 కోట్లుగా ఉండగా, ఈసారి దాదాపు రూ.2 లక్షల కోట్ల మార్కుకు చేరువయ్యాయి. అయితే, ఈ ఏడాది జులైలో నమోదైన రూ.2.11 లక్షల కోట్లతో పోలిస్తే ఆగస్టు వసూళ్లు కొంత తక్కువగా ఉన్నాయి. ఈ వృద్ధిలో దిగుమతుల నుంచి వచ్చిన జీఎస్టీ కీలక పాత్ర పోషించింది. దిగుమతులపై స్థూల జీఎస్టీ ఆదాయం ఏకంగా 29 శాతం పెరిగి రూ.62,604 కోట్లకు చేరింది. మరోవైపు, దేశీయ లావాదేవీల ద్వారా వచ్చిన జీఎస్టీ కూడా 9.3 శాతం వృద్ధితో రూ.1,37,249 కోట్లుగా నమోదైంది. అదే సమయంలో ఆగస్టు నెలలో ప్రభుత్వం చెల్లించిన రిఫండ్‌లు కూడా భారీగా పెరిగాయి. గతేడాదితో పోలిస్తే రిఫండ్‌లు 67.9 శాతం పెరిగి రూ.31,795 కోట్లకు చేరాయి. దీంతో రిఫండ్‌లను మినహాయించిన తర్వాత ప్రభుత్వానికి అందిన నికర జీఎస్టీ ఆదాయం రూ.1,68,057 కోట్లుగా ఉంది. ఇది గతేడాది నికర ఆదాయంతో పోలిస్తే 8.3 శాతం మాత్రమే ఎక్కువ. నికర వసూళ్లను విశ్లేషిస్తే.. కస్టమ్స్ జీఎస్టీ ఆదాయం 22.3 శాతం వృద్ధితో రూ.49,299 కోట్లకు చేరగా, దేశీయ నికర జీఎస్టీ వసూళ్ల వృద్ధి మాత్రం కేవలం 3.4 శాతానికే పరిమితమై రూ.1,18,759 కోట్లుగా నమోదైంది. దేశీయంగా రిఫండ్‌లు ఎక్కువగా ఉండటమే ఇందుకు కారణమని తెలుస్తోంది. ఈ గణాంకాలు వెలువడిన నేపథ్యంలో సెప్టెంబర్ 12న న్యూఢిల్లీలో 57వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం జరగనుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సమావేశానికి ఒకరోజు ముందు, అంటే సెప్టెంబర్ 11న అధికారుల స్థాయి సమావేశం కూడా జరగనున్నట్లు జీఎస్టీ కౌన్సిల్ సెక్రటేరియట్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

# తుమ్మడిహట్టి ఎత్తు పెంపుపై తెలంగాణ ప్రతిపాదనలు

- పరిశీలించి తదుపరి చెబుతామన్న మహారాష్ట్ర
- కేంద్ర జలసంఘం ఆధ్వర్యంలో ఇరు రాష్ట్రాల అధికారుల చర్చలు

న్యూఢిల్లీ: తుమ్మిడిహట్టి బ్యారేజీపై ఢిల్లీలో కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ఆధ్వర్యంలో తెలంగాణ, మహారాష్ట్ర ఉన్నతాధికారుల మధ్య సమావేశం ముగిసింది. సీడబ్ల్యూసీ ఛైర్మన్ అనుపమ్ ప్రసాద్ అధ్యక్షతన సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. ఈ సమావేశంలో ప్రాణహిత నదిపై తెలంగాణ ప్రతిపాదించిన తుమ్మిడిహట్టి బ్యారేజీ నిర్మాణానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా బ్యారేజీ ఎత్తు, సాంకేతిక అంశాలు, అం తర్రాష్ట్ర సమస్యలపై ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు సమీక్షించారు. తుమ్మిడిహట్టి బ్యారేజీ ఎత్తును గతంలో మహారాష్ట్ర అంగీకరించిన 148 మీటర్లకు బదులుగా 152 మీటర్లకు పెంచేలా ఆ రాష్ట్రాలను ఒప్పించేందుకు తెలంగాణ అధికారులు తమ ప్రతిపాదనలను సమావేశంలో వివరించినట్లు తెలిసింది. బ్యారేజీ ఎత్తు పెంపుతో తెలంగాణకు కలిగే ప్రయోజనాలను అధికారులు మహారాష్ట్ర దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. అయితే, 152 మీటర్ల ఎత్తుపై మహారాష్ట్ర నుంచి స్పష్టమైన నిర్ణయం వెలువడలేదని తెలుస్తోంది. 152 మీటర్ల ప్రతిపాదనకు అంగీకారం కుదరని పరిస్థితుల్లో కనీసం 150 మీటర్ల ఎత్తుకైనా అంగీకరించాలని తెలంగాణ అధికారులు కోరినట్లు తెలిసింది. తెలంగాణ ప్రతిపాదనలను ఆ రాష్ట్ర అధికారులు స్వీకరించి, వాటిని పరిశీలించిన అనంతరం నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. బ్యారేజీ ఎత్తుపై ఇరు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం సాధించేందుకు తదుపరి దశలో మరోసారి సమావేశం కావాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. తదుపరి భేటీలో బ్యారేజీ ఎత్తుపై స్పష్టత వచ్చే అవకాశాలున్నాయి.

# భారత్‌కు మరిన్ని ఎస్-400 ట్రయంఫ్ క్షిపణి వ్యవస్థ

- రష్యాతో డీల్ కుదుర్చుకోనున్న భారత్

న్యూఢిల్లీ: 'ఆపరేషన్ సిందూర'లో సమర్థవంతంగా పనిచేసిన రష్యన్ ఎస్'400 ట్రయంఫ్ క్షిపణి వ్యవస్థలకు భారత్ మరోసారి కొనుగోలు చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. వీటి అవసరాలు పెంచుకోవాలని భారత రక్షణశాఖ నిర్ణయించినట్లు సమాచారం. భారత వైమానిక దళం కోసం మరో ఐదు ఎస్-400 వ్యవస్థలను కొనుగోలు చేసేందుకు జారీచేసిన టెండర్‌కు రష్యా స్పందించినట్లు సమాచారం. ఈ మేరకు 5 కొత్త వ్యవస్థలను భారత్‌కు విక్రయించేందుకు రష్యా అంగీకరించి నట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. భారత సైనిక వ్యవస్థలో 'సుదర్శన'గా పిలుస్తున్న ఎస్'400.. గతేడాది ఆపరేషన్ సిందూర్‌లో అదరగొట్టింది. శత్రువుల వైపు నుంచి వచ్చిన ప్రమాదాలను విజయవంతంగా అడ్డుకోవడంలో ఈ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసిందని భారత రక్షణ వర్గాలు తెలిపాయి. ఎస్'400 పనితీరుకు సంబంధించి పశ్చిమ వైమానిక కమాండ్ అధిపతి ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా గతంలో ఓ పోడ్‌కాస్ట్‌లో కీలక విషయాలు వెల్లడించారు. పాకిస్థాన్ వైమానిక దళానికి చెందిన నిఘా విమానాన్ని 314 కి.వి. దూరంలో ఎస్'400 కూల్చివేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇంత దూరంలో భూమి నుంచి ప్రయోగించిన గగనతల రక్షణ క్షిపణి లక్ష్యాన్ని ఛేదించడం అత్యంత అరుదని నాడు రక్షణ రంగంలో చర్చ కూడా జరిగింది. ఎస్'400 అనేది ఒకే మిసైల్ కాదు. ఇందులో అత్యాధునిక రాడార్లు, కమాండ్ వ్యవస్థలు, వివిధ రకాల క్షిపణులు వంటి అనేక భాగాలుంటాయి. వీటిలోని కొన్ని క్షిపణులకు 400 కి.వి. వరకు లక్ష్యాలను ఛేదించగల సామర్థ్యం ఉంటుంది. దీంతో శత్రు విమానాలు భారత గగనతలానికి చేరకముందే వాటిని గుర్తించి ఎదుర్కోగలవు. ఈ కారణంగానే భారత్ తన బహుళస్థాయి వైమానిక రక్షణ వ్యవస్థలో ఎస్'400కు అధిక ప్రాధాన్యం ఇస్తోంది. 2018లో కుదిరిన తొలి ఒప్పందం ప్రకారం.. భారత్ మొత్తం 5 ఎస్'400 యనిట్లను కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఇందులో ఇప్పటివరకు 4 యనిట్లు భారత్‌కు అందాయి. ఇంకో యనిట్ నవంబర్ నాటికి అందే అవకాశముంది. తాజాగా మరో 5 యనిట్ల కోసం భారత్ ఆసక్తి చూపుతోందని సమాచారం.

# ఆర్మీ కోటలో దొంగలు?

హైదరాబాద్,సెప్టెంబర్ 1(వార్త వేదిక సూర్య):

సికింద్రాబాద్‌లోని మద్రాస్ రెజిమెంట్ ప్రాంతంలో అత్యాధునిక ఆయుధాలు మాయమవడం తీవ్ర ఆందోళనకు దారితీసింది. అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే ఆర్మీ కాంపౌండ్‌లోకి చొరబడిన దుండగులు ఆయుధాలు భద్రపరిచే గదికి సంబంధించిన తాళాన్ని పగలగొట్టి 12 ఆయుధాలను అపహరించినట్లు సమాచారం. ఈ ఘటనపై ఆర్మీ అధికారులు బొల్లారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. చోరీకి గురైన ఆయుధాల్లో నాలుగు ఏకే'47 రైఫిళ్లు, ఒక ఇన్సాస్ రైఫిల్, ఆరు పిస్టళ్లు ఉన్నాయి. వీటితో పాటు పెద్ద మొత్తంలో మందుగుండు సామగ్రి కూడా మాయమైనట్లు అధికారులు అనుమానిస్తున్నారు. అయితే రక్షణ వ్యవహారాలకు సంబంధించిన సున్నితమైన అంశం కావడంతో పోలీసులు ఆయుధాల చోరీకి సంబంధించిన పూర్తి వివరాలను గోప్యంగా ఉంచుతున్నారు. మద్రాస్ రెజిమెంట్ ప్రాంతం చుట్టూ ఎత్తైన ప్రహరీతో పాటు మడంచెల భద్రతా వ్యవస్థ కొనసాగుతోంది. రెజిమెంట్ ప్రాంతంలోకి వెళ్లాలన్నా, బయటకు రావాలన్నా అనుమతి తప్పనిసరి. ఆయుధాలు, మందుగుండు సామగ్రి భద్రపరిచే స్టోర్స్ చుట్టూ ప్రత్యేక భద్రత ఉంటుంది. అంతేకాకుండా అత్యాధునిక సీసీ కెమెరాలతో నిత్యం నిఘా కొనసాగుతుంది. ఇంతటి కట్టుదిట్టమైన భద్రత ఉన్న ప్రాంతంలోకి దుండగులు ఎలా ప్రవేశించారు.? ఆయుధాలు భద్రపరిచిన గది వరకు ఎలా చేరుకున్నారు.? తాళాన్ని ఎలా పగలగొట్టారు.? అనే అంశాలపై పోలీసులు దృష్టి సారించారు. ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు రెజిమెంట్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. రెజిమెంట్‌లోకి ఇటీవల ఎవరెవరు వచ్చారు.? ఎవరు బయటకు వెళ్లారు.? అనుమతులు ఎవరికి ఉన్నాయి.? అనే వివరాలను సేకరిస్తున్నారు. అలాగే అనుమానితులను కూడా పోలీసులు ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. ఆయుధాల స్టోర్స్‌లో పనిచేసే సిబ్బంది, భద్రతా విధుల్లో ఉన్న సిబ్బంది వివరాలను కూడా క్షుణంగా పరిశీలిస్తున్నారు. చోరీకి గురైన ఆయుధాలు, మందుగుండు సామగ్రి పరిమాణం దృష్ట్యా ఈ ఘటనలో ఒకరి కంటే ఎక్కువ మంది వ్యక్తులు పాల్గొని ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. నాలుగు ఏకే'47 రైఫిళ్లు, ఇన్సాస్ రైఫిల్, పిస్టళ్లు, మందుగుండు సామగ్రిని తీసుకెళ్లడానికి ఒకరి కంటే ఎక్కువ మంది వచ్చింటారని భావిస్తున్నారు. ఈ కోణంలోనూ దర్యాప్తు కొనసాగుతోంది. మరోవైపు ఆయుధాలు నిజంగా చోరీకి గురయ్యాయా? లేక ఎక్కడైనా ఇతర ప్రాంతంలో ఉంచి, రికార్డుల్లో నమోదు కాకపోవడం వల్ల మిస్సింగ్‌గా గుర్తించారా..? అనే కోణంలోనూ అధికారులు పరిశీలిస్తున్నారు. ఆయుధాల స్టాక్, రికార్డులు, గతంలో జరిగిన ఆడిట్ వివరాలను అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు.

# స్వదేశీ నినాదంతో ముందుకు సాగండి

(మొదటి పేజీ తరువాయి)

సంక్షోభాలే. సరఫరా గొలుసు పూర్తిగా దెబ్బతింది. 2020లో కొవిడ్ తర్వాత నుంచి నేటి వరకు ఎక్కడా స్థిరత్వం కనిపించడం లేదు. అయినా భారత్ పురోగమిస్తోందని మోదీ తన వీడియోలో పేర్కొన్నారు. పర్యటనల కోసం విదేశాలకు వెళ్లొద్దు. విదేశాల్లో డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు దూరంగా ఉండండి. 'భారత్‌లోనే వివాహం చేసుకోండి' అనే మంత్రాన్నే మనం పాటిద్దాం. అవసరం లేకపోతే బంగారాన్ని కొనడం మానుకోం డి. స్థానికంగా తయారైన వస్తువులు, సేవలు ఎంత ఎక్కువగా ఎంచుకుంటే.. దేశం అంత ఎక్కువగా అభివృద్ధి చెందుతుంది. మనం స్వావలంబనకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఉంటే.. స్వా తంత్ర్యం వచ్చి 100 ఏళ్లు పూర్తయ్యేనాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదుగుతామనే విశ్వాసం నాకు ఉందని మోదీ పేర్కొ న్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంచనా వేసిన 7 శాతం కంటే ప్రస్తుత వృద్ధి రేటు ఎక్కువ. అమెరికా' ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయంగా అనిశ్చితులు, ఇంధ న సరఫరాకు అవరోధాలు వంటి పరిస్థితులను తట్టుకొని భార త ఆర్థిక వ్యవస్థ రాణించడం విశేషం. ఈ వృద్ధిని దేశ ప్రజలు వేడుకలా నిర్వహించుకోవాలి. అదే సమయంలో వికసిత్ భార త్ దిశగా కృషి చేయాలి. 140 కోట్ల మంది ప్రజల ఐక్యత.. దేశాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్తుందని ప్రధాని అన్నారు.

# కెసిఆర్‌కు ఎదురుగా వచ్చే దమ్ముందా?

సూర్యాపేట, సెప్టెంబర్ 1 (వార్త వేదిక సూర్య):

రాష్ట్రంలో నీటి సమస్యలు తీవ్రంగా మారుతున్నా ప్రభుత్వ పెద్దలు ప్రజా సమస్యలను పట్టించుకోకుండా అవినీతి సొమ్మును లెక్కించే పనిలో ఉన్నారని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఆరోపించారు. సూర్యాపే టలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆ ర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు ఆయన వ్యక్తిత్వానికి అద్దం పడుతున్నాయని జగదీశ్ రెడ్డి అన్నారు. కేసీఆర్ అంటే అనుక్షణం భయంతోనే రేవంత్ రెడ్డి రోత మా టలు మాట్లాడుతున్నారని విమర్శించారు. కేసీఆర్‌ను ఎక్కువ గా గుర్తు చేసుకునే వారిలో రేవంత్ రెడ్డిదే ప్రథమ స్థానమని ఎద్దేవా చేశారు. 'కేసీఆర్‌కు ఎదురుగా వచ్చే దమ్ము నీకుం దా?' అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన ప్రశ్నించా రు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రేవంత్ రెడ్డి సచివాలయానికి ఎన్నిసార్లు వచ్చారో లెక్కలు తీయడానికి సిద్ధమా? అని జగదీశ్ రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రం లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం దృష్టి సా రించాలని డిమాండ్ చేశారు. వెలిగొండ ప్రాజెక్టుపై మాట్లాడే దమ్ము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎందుకు లేదని జగదీశ్ రెడ్డి ప్రశ్నించారు. కళ్లముందే నీరు కనిపిస్తున్నా ఆ నీటిని ఆంధ్రా ప్రాంతానికి తరలిస్తుంటే అడ్డుకోలేని పరిస్థితికి ప్రభు త్వ అసమర్థత, అవినీతే కారణమని ఆరోపించారు. తనకు రాజకీయంగా ఎదగడానికి అవకాశం కల్పించిన మహబూబ్ నగర్ జిల్లాకు రేవంత్ రెడ్డి ద్రోహం చేస్తున్నారని జగదీశ్ రెడ్డి విమర్శించారు. పాలమరు ప్రాంతంలో మళ్లీ వలసలు పెరగడా నికి ప్రభుత్వ విధానాలే కారణమవుతున్నాయని ఆరోపించా రు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు అన్యాయం జరుగుతున్నా జి ల్లా మంత్రులు నోరు మెదపడం లేదని ఆయన మండిపడ్డారు. కళ్ల ముందే నీటి సమస్యలు కనిపిస్తున్నా ప్రభుత్వం స్పం దించడం లేదని విమర్శించారు. రాష్ట్రంలోని అనేక పట్టణాలు, పల్లెల్లో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని జగదీశ్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో 24 గంటల విద్యుత్, తాగునీటి సరఫరాపై దృష్టి పెట్టామని, ప్రస్తుత ప్రభు త్వం కరెంట్, నీరు అందించడంలో విఫలమైందని విమర్శిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, వైఫల్యా లపై రేపటి నుంచి బీఆరఎస్ ఆధ్వర్యంలో పోరుబాట ప్రారంభమవుతుందని జగదీశ్ రెడ్డి ప్రకటించారు. ముఖ్యంగా రైతాం గ సమస్యలు, వ్యవసాయ సంక్షోభంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలిపారు. ల్గతాంగ సమస్యలు, వ్యవసాయ సంక్షోభంపై కేటీఆర్ ఆధ్వ ర్యంలో మిర్యాలగూడలో భారీ రైతు సభ నిర్వహించనున్నట్లు జగదీశ్ రెడ్డి తెలిపారు. ఈ సభకు రైతులు, రైతు సంఘాల ప్రతి నిధులు, బీఆరఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావడానికి సిద్ధమవుతున్నారని చెప్పారు. ఎన్ని ఆటంకాలు సృష్టించినా మి ర్యాలగూడలో కేటీఆర్ రైతు సభను నిర్వహించి తీరుతామని జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు బీఆరఎస్ పోరాటం కొనసాగుతుందని ఆయన తెలిపారు.

# నీట్ నిరసనకారులకు భారీ ఊరట

(మొదటి పేజీ తరువాయి)

సర్వోన్నత న్యా యస్థానాన్ని కోరారు.

## కేసులు కొట్టేసిన సుప్రీంకోర్టు

కేంద్రం విజ్ఞప్తి మేరకు నీట్ పరీక్ష నిరస నకారుల విషయంలో సుప్రీంకోర్టు కీలక నిర్ణ యం తీసుకుంది. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారా నికి వ్యతిరేకంగా ఆందోళనలు చేసిన విద్యార్థు లపై దేశవ్యాప్తంగా నమోదైన ఎఫ్ఐఆర్‌లను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఆర్టికల్ 142 ప్రకారం తమకు సంక్రమించిన అధికారాలను ఉపయోగిస్తూ సుప్రీంకోర్టు ఈ నిర్ణయం తీసు కుంది. అయితే తీవ్రమైన నేరచరిత్ర ఉన్న వారి పై మాత్రం కేసుల నమోదుకు సుప్రీంకోర్టు కేంద్రం, ఢిల్లీ పోలీసులకు అనుమతి ఇచ్చింది. మొత్తం 2,873 మందిపై కొత్తగా ఎఫ్ఐఆర్‌ల నమోదుకు అనుమతి మంజూరు చేసింది. అంతేకాదు మూడు నెలల్లోగా బాధిత కుటుం బాలకు పరిహా రం చెల్లించాలని కేంద్రానికి స్పష్టంచేసింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇరుపక్షాలు చిత్త శుద్ధితో వ్యవహరిస్తే, అన్ని సమస్యలు ఒక్కొ క్కటిగా పరిష్కరిం చుకోవచ్చని వ్యాఖ్యానించిం ది. నిష్పక్షపాతంగా చర్చించలే నంత సంక్లిష్టమైన అంశం ఈ ప్రపంచంలో ఏదీ లేదని పే ర్కొంది. దీనితో ఇరుపక్షాలు శత్రువుల్లా కాకుం డా చాలా నిర్మాణాత్మకంగా వ్యవహరించాయని తుషార్ మెహతా అత్యున్నత ధర్మాసనానికి తెలిపారు.



# రంగారెడ్డి

# 'అల్పాహార పథకం' ప్రారంభం

### - ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 01 ( వార్త వేదిక సూర్య ) :**
పేద విద్యార్థులు ఉదయం ఆకలితో పాఠశాలకు వచ్చి చదువుపై దృష్టి కోల్పోకూడదనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అల్పాహార పథకం గణేష్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రారంభమైంది. రాజేంద్రనగర్ మండలంలోని గణేష్ నగర్ జెడ్పీ పాఠశాలలో హెచ్‌ఎం మాధవి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై పథకాన్ని ప్రారంభించారు. ?ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విద్యార్థులకు స్వయంగా అల్పాహారాన్ని వడ్డించారు. అనంతరం వారితో కలిసి టిఫిన్ చేస్తూ ఆప్యాయంగా ముచ్చ టించారు. పాఠశాలలో సౌకర్యాలు, చదువుకు సంబంధించి పలు విషయాలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద విద్యార్థుల ఆకలి తీర్చడమే కాకుండా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమే ఈ పథకం లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి విద్యాశాఖను తన వద్దే ఉంచుకుని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు. పేదరికం విద్యార్థుల ప్రతిభకు అడ్డంకి కాకూడదని, ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాలనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసు కుందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి, ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. మండల విద్యాధికారి (ఎంఈఓ)



శంకర్ రాథోడ్ మాట్లాడుతూ.. ఉదయం పూట పౌష్టికాహారం అందించడం వల్ల విద్యార్థుల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు తరగతి గదిలో చదువుపై ఏకాగ్రత పెరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ప్రధాన ఉపాధ్యాయురాలు మాధవి మాట్లాడుతూ... విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటే తరగతుల్లో చురుగ్గా పాల్గొని మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందన్నారు. అక్షయపాత్ర ఫౌండేషన్ సహకారంతో నాణ్యమైన ఆహారం

అక్షయపాత్ర ఫౌండేషన్ భాగస్వామ్యంతో ఈ పథకాన్ని అమలు



చేస్తున్నారు. తొలిరోజు విద్యార్థులకు ఇడ్లీ, బోండా, ఉత్తప్పతో పాటు పాలు అందించారు. రుచికరమైన అల్పాహారం లభించడంతో విద్యార్థుల్లో ఉత్సాహం వ్యక్తమైంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్, నాయకులు ధనుంజయ్, ప్రేమ్ గౌడ్, సరికొండ వెంకటేష్, బస శ్రీనివాస్, పులిజాల వివేకానంద, నర్సింగ్ గౌడ్, కాశీగారి యాదగిరి, యంజాల మహేష్ రాజ్, గట్టయ్య, బొల్ల వెంకటేష్, పున్న కృష్ణయ్య, ఎల్లప్ప, పవన్ కుమార్, దసపతి రాజు, అలాగే పాఠశాల ఉపాధ్యాయులు మాణిక్యంరెడ్డి, టి. మద్దిలేటి, విజయలక్ష్మి, జ్యోత్స్న, విజయకుమారి, కరుణాకర్, జ్యోతి గౌడ్, వాణి, మమత, అశ్విని, విమల పాల్గొన్నారు.



## శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ ఆలయ బోనాలు, కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 01 ( వార్త వేదిక సూర్య ) :**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిరాల గ్రామంలోని శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ దేవస్థానంలో 43వ వార్షిక బోనాలు, కల్యాణ మహోత్సవాలు మంగళ వారం వైభవంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆలయానికి చేరు కున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు ఆలయ వ్యవస్థాపకులు, ట్రస్ట్ చైర్మన్ రెడ్డిగళ్ల రత్నం, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి కరుణా కటాక్షాలతో ప్రజలంద రూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లా లని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని కోరుకున్నారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, దేవాదాయ శాఖ అధికా రులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో సీపీఐ సమరభేరి

### 'బద్లావ్ జారూర్ హై' నినాదంతో లక్షలాది మందితో భారీ ధర్నా

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 01 ( వార్త వేదిక సూర్య ) :**



భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో 'బద్లావ్ జారూర్ హై' (మార్పు తప్పనిసరి) నినాదంతో నిర్వహించిన భారీ ధర్నా కార్యక్రమానికి లక్షలాది మంది తరలివచ్చారు. దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో ఈ ఆందోళన చేపట్టారు.ఈ భారీ ధర్నా కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల సీపీఐ పార్టీ కార్యదర్శి నర్రగిరి, సీపీఐ నాయకులు ఆర్. యాదగిరి, గిలక రాజు హాజరై య్యారు. ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం వామపక్ష ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు. ఢిల్లీలో జరిగిన ఈ భారీ ధర్నా సీపీఐ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు కొనసాగిస్తామని వారు తెలిపారు.

## కాంగ్రెస్ అరాచకాలపై మొయినాబాద్ చౌరస్తాలో బీజేపీ నాయకుల నిరసన

**మొయినాబాద్ మున్సిపాలిటీ 01 సెప్టెంబర్ (వార్త వేదిక సూర్య )**



మండల పరిధిలోని మొయినాబాద్,కాంగ్రెస్ పార్టీ నాయకులు నిన్న భారతీయ జనతా పార్టీ కార్యాలయంపై చేసిన దాడికి తీవ్ర నిరసనగా, బీజేపీ మొయినాబాద్ మండలంలో కాంగ్రెస్ విధ్వంసక చర్యలకు వ్యతిరేకంగా ఘనంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించింది. కాంగ్రెస్ పార్టీ ప్రవర్తనను నిశితంగా పరిశీలించి, దాని అరాచకాలపై ప్రజల్లో అవగాహన కల్పించేలా ఈ నిరసన జరిగింది. ఈ కార్యక్రమంలం పార్టీకి చెందిన ప్రముఖ నేతలు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు భారీగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం రాష్ట్ర సీనియర్ నాయకులు కంజర్ల ప్రకాష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులుమోర నర్సింహారెడ్డి అత్తాపురం శ్రీనివాస్ గౌడ్ శ్రీశైలం యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్ మండల అధ్యక్షులు దారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మొయినాబాద్ కౌన్సిలర్ జగపతి, తాళ్ల శ్రీనివాస్ గౌడ్ ,ప్రభాకర్ రెడ్డి,అమరేందర్ రెడ్డి పద్మనాభం, అశోక్ యాదవ్, సుధీర్ యాదవ్,రాంరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి రాయనోళ్ళ రవీందర్ యాదవ్ఈ నిరసన కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది. కాంగ్రెస్ పార్టీ అరాచక చర్యలను ఖండిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి బీజేపీ కట్టుబడి ఉంటుందని నాయకులు స్పష్టం చేశారు

## పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా రాజేంద్రనగర్‌లో ఉద్యోగుల ధర్నా

### -పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 01 ( వార్త వేదిక సూర్య ) :**
పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ ధర్నా చౌక్‌లో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు బి. యాదగిరి పాల్గొని మాట్లాడారు. ఉద్యోగులకు భద్రత కల్పించే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పెన్షన్ హక్కులను పరిరక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగుల భవిష్యత్ భద్రతకు పెన్షన్ అత్యంత కీలకమని, పెన్షన్ విధానంలో మార్పుల వల్ల ఉద్యోగులు, వారి కుటుంబాలు ఆందోళనకు గురవుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి న్యాయం చేయాలని కోరారు.

# బద్లావ్ జేరూరీ హై.. మార్పు కావాలి



### కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఢిల్లీలో సీపీఐ సమరభేరి

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 01 ( వార్త వేదిక సూర్య ) :**
దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, విపరీతమైన ధరల పెరుగుదల, ప్రజాస్వామ్య హక్కుల హననం, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో చేపట్టిన 'బద్లావ్ జేరూరీ హై.. మార్పు కావాలి' చలో ఢిల్లీ కార్యక్రమానికి తెలంగాణ నుంచి సీపీఐ నాయకులు తరలివెళ్లారు. సెప్టెంబర్ 1న న్యూఢిల్లీలోని చారిత్రక రాంలీలా మైదాన్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి సభ, నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి, ఎమ్మెల్సీ సత్యం, సీపీఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి, జిల్లా కార్యవర్గ సభ్యుడు కన్యగారి నర్సింహారెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు జే. ఆనంద్ గౌడ్, రాజేంద్రనగర్ మండల సహాయ కార్యదర్శి జే. విజయ్ ఆనంద్ గౌడ్, మండల బీసీ అధ్యక్షుడు జే. సదానంద్ గౌడ్ తదితరులు న్యూఢిల్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలు, ప్రజా వ్యతిరేక నిర్ణయాల కారణంగా కార్మికులు, కర్షకులు, యువత, నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ, ప్రజా సమస్యలపై గళం విప్పేందుకు 'బద్లావ్ జేరూరీ హై.. మార్పు కావాలి' సభ కీలక వేదికగా నిలుస్తుందని వారు తెలిపారు. తెలంగాణ నుంచి తరలివెళ్లిన సీపీఐ ప్రతినిధులు రాంలీలా మైదాన్‌లో జరిగే జాతీయ స్థాయి నిరసన ప్రదర్శనలో క్రియాశీలకంగా పాల్గొని ప్రజా సమస్యలపై తమ గొంతును వినిపించనున్నట్లు పేర్కొన్నారు.



## బాబుల్‌రెడ్డి నగర్ ప్రభుత్వ పాఠశాలలో అల్పాహార కార్యక్రమం ప్రారంభం

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 01 ( వార్త వేదిక సూర్య ) :**
బాబుల్‌రెడ్డి నగర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల కోసం అల్పాహార కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. పాఠశాల స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ (ఎస్‌ఎంసీ) చైర్మన్ ఆకుల జ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులకు అల్పాహారం అందించారు. విద్యార్థులు ఉదయం అల్పాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండటంతో పాటు చదువుపై మరింత ఏకాగ్రత సాధించగలరని ఆమె పేర్కొన్నారు. పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు బీఆర్ఎస్ నిరసన కార్యక్రమాలు

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 01 ( వార్త వేదిక సూర్య ) :**
భారత రాష్ట్ర సమితి తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు, రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి పట్లోల్ల కార్తిక్ రెడ్డి పిలుపు మేరకు సెప్టెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు పలు నిరసన, ప్రజా సమస్యలపై ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. సెప్టెంబర్ 2న శంషాబాద్ బస్‌స్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం కూడలి వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించి, నెరవేరని హామీల కార్డులను పంపిణీ చేయనున్నారు. అదే రోజు సాయంత్రం మర్రిచెట్టు వద్ద మణికొండ, నెక్నాంపూర్ మున్సిపల్ డివిజన్లలో పరిష్కారం కాని ప్రజా సమస్యలపై ఛార్జ్‌షీట్ విడుదల చేయనున్నారు. సెప్టెంబర్ 3న నీటి సరఫరా సమస్యపై డిప్యూటీ మేనేజర్ కార్యాలయం వద్ద, 22ఏ సమస్యపై లక్ష్మీనగర్ బీరప్ప ఆలయం క్రాస్‌రోడ్ వద్ద నిరసనలు చేపట్టనున్నారు. సెప్టెంబర్ 4న రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై పాషా కాలనీ, బాపు హిల్స్, శివాజీనగర్, క్వార్టర్స్ ప్రాంతాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 5న విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యపై అలకపూర్ గణేష్ చౌక్ వద్ద నిరసన చేపట్టనున్నారు. సెప్టెంబర్ 6న చిత్రపురి



బస్తీ దవాఖానాను సందర్శించిన అనంతరం బీఆర్‌సీ నుంచి ఫ్రెండ్స్ కాలనీ వరకు మౌన ప్రదర్శన నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 7న ప్రజావాణిలో ప్రజా సమస్యలపై ఫిర్యాదు చేయనుండగా, సెప్టెంబర్ 8న నెక్నాంపూర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వినతిపత్రం సమర్పించనున్నారు. ఈ కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను తెలియజేస్తూ సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, సుమనళిని, భాను చందర్, ఆశ్వక్ అలీ, శేఖర్ తదితరులు పోలీసు కమిషనర్‌కు విడివిడిగా దరఖాస్తులు సమర్పించినట్లు తెలిపారు.

## శ్రీరామ కాలనీలో సీసీ కెమెరాల ప్రారంభం

### నేరాల నియంత్రణకు ప్రజలు, పరిశ్రమల యజమానులు సహకరించాలి: పోలీసులు

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 01 ( వార్త వేదిక సూర్య ) :**





శ్రీరామ కాలనీ ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీలో నేరాల నియంత్రణ, ప్రజల భద్రత కోసం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను శంషాబాద్ ఆర్‌జీఐ డివిజన్ ఏసీపీ వి. శ్రీకాంత్ గౌడ్, పహాడీషరీఫ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి. లక్ష్మీనారాయణ రెడ్డి, సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా పహాడీషరీఫ్ సీఐ బి. లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. "ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం" అని పేర్కొన్నారు. శ్రీరామ కాలనీని సురక్షిత ప్రాంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో మొత్తం 250 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రారంభం కావడం అభినందనీయమని, నేరాల నివారణలో ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు. కాలనీలోని పరిశ్రమల యజమానులు ముందుకు వచ్చి సీసీ కెమెరాల ఏర్పాటుకు తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రతకు పోలీసుల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. శ్రీరామ కాలనీలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి నివసిస్తున్న వారు అధికంగా ఉన్నందున పరిశ్రమల యజమానులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తమ పరిశ్రమల్లో పనిచేసే కొత్త ఉద్యోగుల ఆధార్ వివరాలను పరిశీలించడంతో పాటు, వారి కుటుంబ సభ్యుల ఫోన్ నంబర్లను కూడా నమోదు చేసుకోవాలని సూచించారు. కొత్త వ్యక్తులను పనిలోకి తీసుకునే సమయంలో వారి వివరాలను పూర్తిగా గుర్తించి, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అనంతరం శంషాబాద్ ఆర్‌జీఐ డివిజన్ ఏసీపీ వి. శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం మంచి పరిణామమని అన్నారు. కెమెరాల ఏర్పాటుకు సహకరించిన వారిని మెమెంటోలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీ సభ్యులు, పరిశ్రమల యజమానులు, పహాడీషరీఫ్ పోలీసు సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ పారా క్రీడలు ప్రారంభం



### ఫైర్‌ఫాక్స్ స్పోర్ట్స్ అండ్ రిసార్ట్‌లో ఆల్ ఇండియా పోస్టల్ పారా బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ ను చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్యతో కలిసి ప్రారంభించారు.

**మొయినాబాద్ మున్సిపాలిటీ 01 సెప్టెంబర్ (వార్త వేదిక సూర్య )**
మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సురంగల్‌లో ఉన్న ఫైర్‌ఫాక్స్ స్పోర్ట్స్ అండ్ రిసార్ట్‌లో ఆల్ ఇండియా పోస్టల్ పారా బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌ను చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్యతో కలిసి ప్రారంభించారు మొయినాబాద్ లోని ఫైర్‌ఫాక్స్ స్పోర్ట్స్ అండ్ రిసార్ట్ వేదికగా మూడు రోజుల పాటు జాతీయ స్థాయి పోస్టల్ పారా క్రీడా పోటీలు జరగనున్నాయి సెప్టెంబర్ 1 నుంచి సెప్టెంబర్ 3వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా 11 పోస్టల్ సర్కిళ్లకు చెందిన దాదాపు 60 మంది పారా ఉద్యోగులు, దివ్యాంగ క్రీడాకారులు పాల్గొంటున్నారు. బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ విభాగాల్లో క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భారత పోస్టల్ శాఖ దేశవ్యాప్తంగా విస్తృతమైన నెట్‌వర్క్ కలిగిన సంస్థ అని అన్నారు. పోస్టల్ శాఖలో పనిచేస్తున్న దివ్యాంగ ఉద్యోగులకు క్రీడల్లో తమ ప్రతిభను చాటుకునేందుకు ఇలాంటి జాతీయ స్థాయి పోటీలు మంచి వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. దివ్యాంగ క్రీడాకారుల ప్రతిభను చూసి మరెందరో స్ఫూర్తి పొందే అవకాశం ఉందన్నారు. ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో సమాచారాన్ని చేరవేసే ప్రధాన సాధనంగా పోస్టల్ శాఖ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలం పార్టీకి చెందిన ప్రముఖ నేతలు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు భారీగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం రాష్ట్ర సీనియర్ నాయకులు కంజర్ల ప్రకాష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులుమోర నర్సింహారెడ్డి అత్తాపురం శ్రీనివాస్ గౌడ్ శ్రీశైలం యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్ మండల అధ్యక్షులు దారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మొయినాబాద్ కౌన్సిలర్ జగపతి, తాళ్ల శ్రీనివాస్ గౌడ్ ,ప్రభాకర్ రెడ్డి,అమరేందర్ రెడ్డి పద్మనాభం, అశోక్ యాదవ్, సుధీర్ యాదవ్,రాంరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి రాయనోళ్ళ రవీందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 105
బుధవారం
02 సెప్టెంబర్ 2026



## ఓటర్ల హక్కుల పరిరక్షణకు నిరంతర కృషి చేస్తాను

### బిఆర్ఎస్ నాయకురాలు - మురారి స్మితా కోటేశ్ గౌడ్

సికింద్రాబాద్, సెప్టెంబర్ 01(వార్త వేదిక సూర్య)

మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ఆదేశాల మేరకు తార్నాక డివిజన్ నాగార్జున కమ్యూనిటీ పరిధిలోని బిఎల్ఓ అఖిలతో కలిసి ఇంటి ఇంటికి తిరుగుతూ ఎస్ఐఆర్ కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మురారి స్మితా కోటేశ్ గౌడ్ మాట్లాడుతూ..అర్హత కలిగిన ప్రతి ఓటరు వివరాలు ఎలక్టోరల్ రోల్‌లో ఖచ్చితంగా నమోదయ్యేలా అవసరమైన పత్రాలను సమయానికి సమర్పించాలని ప్రజలకు సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు ఉన్న సందేహాలను నివృత్తి చేస్తూ, ఓటర్లందరూ ఈ ఎన్నికల పునర్విమర్శ ప్రక్రియలో చురుకుగా భాగస్వాములు కావాలని కోరారు. ఎన్నికల ప్రక్రియలో ఖచ్చితత్వం, పారదర్శకత, సమగ్రత, సమానత్వంను కాపాడుతూ, ప్రతి అర్హమైన పౌరుడికి ఎస్ఐఆర్ ధృవీకరణ ప్రక్రియ సులభంగా, అందుబాటులో ఉండేలా తమ వంతు కృషి కొనసాగిస్తామని మురారి స్మితా కోటేశ్ గౌడ్ తెలిపారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి అరెస్టును ఖండించిన ఉమామహేశ్వరి రెడ్డి

### దాడులు కాంగ్రెస్ వంతే.. అక్రమ అరెస్టులు కాంగ్రెస్ వంతే.. తెలంగాణలో ఇదెక్కడి పాలన?

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 01 ( వార్త వేదిక సూర్య ) :



బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నరఫరాజు రాంచందర్ రావును అక్రమంగా అరెస్టు చేయడాన్ని బీజేపీ నాయకురాలు ఉమామహేశ్వరి రెడ్డి తీవ్రంగా ఖండించారు. అలాగే బీజేపీ కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిని కూడా ఆమె తీవ్రంగా వ్యతిరేకించారు. పగటిపూటే బీజేపీ కార్యాలయ గేటుకు నల్లరంగు వేస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తుంటే పోలీసులు ప్రేక్షకుల్లా చూస్తుండటం బాధాకరమన్నారు. పోలీసులు రాష్ట్ర కాంగ్రెస్ నేతలతో కుమ్మక్కై వ్యవహరిస్తున్నారనే అనుమానాలు కలుగుతున్నాయని ఆరోపించారు.బీజేపీ కార్యకర్తల సహనాన్ని చేతకానితనంగా భావించవద్దని హెచ్చరించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న ప్రతి ఒక్కరిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉమామహేశ్వరి రెడ్డి డిమాండ్ చేశారు.

## ప్రజల తరపున ప్రభుత్వాన్ని నిలదీస్తాం

### బిఆర్ఎస్ నాయకులు - మంద జగన్

సికింద్రాబాద్, సెప్టెంబర్ 01(వార్త వేదిక సూర్య)



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వివిధ గ్యారెంటీలు, హామీలను అమలు చేయడంలో విఫలమైందని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు సికింద్రాబాద్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావు గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం ఉదయం 10 గంటలకు వారాసిగూడా చౌరస్తా నుంచి సీతాఫలమండీ వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు గ్యారెంటీ కార్డులు అందజేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిలో పేర్కొన్న హామీల అమలుపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యతను గుర్తు చేస్తూ, బీఆర్ఎస్ పార్టీ తరపున ప్రజలకు బాకీ కార్డులను అందజేస్తామని పద్మారావు గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, యువకులు మహిళలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీనియర్ నాయకులు మంద జగన్ తెలిపారు.

## గౌడ సంఘం గట్టుప్పల మండల అధ్యక్షుడి గా బొల్లెపల్లి వెంకటేశం గౌడ్ నియామకం

గట్టుప్పల.సెప్టెంబర్ 1 వార్త వేదిక సూర్య:



గట్టుప్పల మండల గౌడ సంఘం అధ్యక్షుడిగా బొల్లేపల్లి వెంకటేష్ గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా బొల్లెపల్లి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ అనునిత్యం గౌడ సమస్యలపై పరిష్కారం కొరకు పాటుపడతానని గౌడ జాతి అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు తన నియామకానికి సహకరించిన గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు నగరికంటి కాశయ్య గౌడ్ రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా గట్టుప్పల మండల ప్రజలు నూతనంగా ఎన్నికైన బొల్లెపల్లి వెంకటేష్ గౌడ్ పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు

## నేడు శంషాబాద్‌లో బిఆర్ఎస్ భారీ నిరసన

### -హామీల అమలులో కాంగ్రెస్ వైఫల్యంపై నిలదీత

### -హాజరుకానున్న రాజేంద్రనగర్ ఇన్‌ఛార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 01 ( వార్త వేదిక సూర్య ) :

వంద రోజుల్లో ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని చెప్పి ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం, వెయ్యి రోజులైనా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ నాయకులు విమర్శించారు. కాంగ్రెస్ పాలనా వైఫల్యాలను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతకానితనాన్ని ఎండగట్టేందుకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలో భారీ నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వెల్లడించారు. ?రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌ఛార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి నాయకత్వంలో బుధవారం (సెప్టెంబరు 2) ఉదయం 11:00 గంటలకు శంషాబాద్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ తీరుపై నిర్వహించే ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ?కార్యక్రమ నిర్వహణకు సంబంధించి కాటేదాన్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్, గుమ్మడి కుమార్ ఆధ్వర్యంలో సమాయాత్త సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు రాము యాదవ్, మహేష్ రెడ్డి, ప్రవీణ్, కాటేదాన్ కార్మిక విభాగం అధ్యక్షుడు ఉప్పల్ శీను, సరికొండ దుర్గేష్, ప్రవీణ్, చిరంజీవి, అశోక్ కుమార్, శేఖర్, చిన్న ప్రదీప్, సునీల్, బొంబాయి రవి, సరిత, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం పొందాలి



### -- దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ సెప్టెంబరు 1 ( వార్త వేదిక సూర్య ):-

ప్రతి ఒక్కరూ రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం పొందాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.మంగళవారం దేవరకొండ పట్టణంలోని 18వ వార్డులో నిర్వహించిన రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల పండుగ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, భక్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.....రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలిచి, ఆధ్యాత్మిక చింతనను పెంపొందించుకోవాలని సూచించారు.

బోనాల పండుగ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ విరమోని అంజి గౌడ్,కేతవత్ రుప్లా నాయక్,బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ తులిసీరామ్, వడత్య బాలు,కేతవత్ హరిలాల్,అంబటి లోకేష్,బొడ్డుపల్లి వెంకటయ్య, విజయ్ ,ఇస్తారి, అంజి, జేపాల్,నాగార్జున,స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## న్యాయ శాస్త్ర పుస్తకాలు అందజేత

### - బి ఆర్ ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్య రమేష్



దేవరకొండ సెప్టెంబర్ 1 (వార్త వేదిక సూర్య):-

మలి దశ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారులలో ఒక 2000 సంవత్సర నుండి తెలంగాణ రాష్ట్ర కోసం ఉద్యమం చేస్తున్న ఉద్యమ కారులు మూడవత్ మల్లేష్ నాయక్ ఎల్ ఎల్ బి పట్టా పొంది ఉన్నారు వారు బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గం నాయకులు వద్య రమేష్ గారినీ సహాయం చేయాలని కోరగా బార్ అసోసియేషన్ లో వారి పేరు నమోదు చేయించి వారి న్యాయ వ్యవస్థ కావలసిన పుస్తకాలను అందించడం జరిగింది. వారిని పేద వారికి సహాయం చేయాలని బి.ఆర్.ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్య రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో నరసింహ నాయక్, కాట్రావత్ తండా సర్పంచ్ హరిలాల్, లక్ష్మణ్ నాయక్,పాండు ,మల్లేష్ పాల్గొన్నారు

## కాంగ్రెస్ 1000 రోజుల విధ్వంస పాలనపై బీఆర్ఎస్ పోరుబాట



### రేపు దేవరకొండలో భారీ ర్యాలీ-- బస్‌స్టాండ్ వద్ద మహాధర్నా

### -- దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ సెప్టెంబర్ 1 ( వార్త వేదిక సూర్య ):-

కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ప్రజలకు జరిగిన అన్యాయాలు, ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాలను నిరసిస్తూ రేపు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలో భారీ ర్యాలీ, మహాధర్నా నిర్వహించనున్నట్లు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు.. మంగళవారం దేవరకొండ పట్టణంలోని మహాధర్నా నిర్వహించనున్న స్థలాన్ని రమావత్ రవీంద్ర కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపు దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల నుంచి భారీ ర్యాలీ ప్రారంభమై, బస్‌స్టాండ్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తోందని ఆయన విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమానికి దేవరకొండ నియోజకవర్గంలోని మాజీ మండలాల అధ్యక్షులు, సర్పంచులు, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు, నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రమావత్ రవీంద్ర కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, పార్టీ దేవరకొండ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి కేతావత్ రుప్లా నాయక్ ,బొడ్డుపల్లి కృష్ణ, కేతావత్ హరిలాల్, రామావత్ తులిసీరామ్, వడత్య బాలు ,పగిడిమర్రి నాగరాజు, పండు, అజయ్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు



# నల్లగొండ




## పప్పు ధాన్యాల సాగుతో భూసారం పరిరక్షణ

అంగడిపేట, సెప్టెంబర్ 1 (వార్తా వేదిక సూర్య):

అంగడిపేటలో పప్పు ధాన్యాలు, కంది పంటలకు వచ్చే చీడపీడల నివారణపై మండల వ్యవసాయ అధికారి పి. మల్లేష్ ఆత్మ క్షేత్ర ప్రదర్శన ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. పత్తి, వరితో పాటు పప్పు ధాన్యాలు సాగు చేయడం ద్వారా భూసారం కాపాడుకోవచ్చున్నారు. కంది మోకాళ్ల ఎత్తులో ఉండటంతో రసం పీల్చే పురుగుల ఉధృతి ఉంటుందని, ముందుగా వేపనూనె 5 శాతం పిచికారీ చేసి, 10 రోజుల తర్వాత పురుగులు తగ్గకపోతే ఎకరానికి 250 గ్రాముల ఎసిఫేట్ పిచికారీ చేయాలని సూచించారు. వర్షాలు లేకపోవడంతో నీటి వసతి ఉన్న రైతులు తడులు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో విస్తరణాధికారి ఎం. జగన్, రైతులు జక్కలి ప్రవీణ్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ చాలీసా పారాయణం

దేవరకొండ సెప్టెంబర్ 1 ( వార్తా వేదిక సూర్య ):-



నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొలుముంతల పహాడ్ గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద మంగళవారం హనుమాన్ చాలీసా కార్యక్రమాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. ప్రతి మంగళవారం నిర్వహించే ఈ బృహత్తర కార్యక్రమాన్ని భక్తులు భక్తి పారవశ్యంతో భక్తిశ్రద్ధలతో వైభవోపేతంగా నిర్వహించారు. స్వామివారి విగ్రహానికి అభిషేకం, అలంకరణ చేసి భజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం హనుమాన్ చాలీసా పారాయణం పఠించారు. కార్యక్రమా అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో వింజమూరు చంద్రమౌళి బొడ్డుపల్లి ఎల్లయ్య భత్తుల పరమేశ దాచేపల్లి వెంకటేశ్వర్లు గారు, నూతనగంటి జగన్ , మాడుగుల యాదగిరి ఏరుకొండ రాము బొడ్డుపల్లి యాదగిరి ఎలిజర్ల శ్రీను బొడ్డుపల్లి యాదయ్య , శంకర్ మల్లికార్జున్ , జయ , బొడ్డుపల్లి శ్రీనివాస్ , నెల్లికంటి గోపి , తదితరులు పాల్గొన్నారు

## సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం

దేవరకొండ సెప్టెంబర్ 1 (వార్త వేదిక సూర్య )



పెన్షన్ విద్రోహ దినము" సెప్టెంబర్ ఒకటి సందర్భంగా సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ప్రభుత్వ ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ ప్రాంతం ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భోజన విరామ సమయంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండమల్లేపల్లి పాఠశాలలో ,. సెప్టెంబర్ ఒకటి 2004 నుండి ప్రభుత్వ ఉద్యోగులందరికీ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టడం వల్ల రిటైర్డ్ అయిన ఉపాధ్యాయులకు కుటుంబ పోషణ భారంగా ఉందని, నిత్యావసరాలు సరుకులు ఆకాశన్నంటుతున్న సందర్భంగా 30 సంవత్సరాలు కష్టపడిన ఫలితం లేకుండా పోయిందని, రాష్ట్రప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రభుత్వ ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోదర సంఘ బాధ్యులు, మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు తక్షణమే యూనిఫామ్స్ అందించాలి

### -- బీఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ

దేవరకొండ సెప్టెంబర్ 1 (వార్త వేదిక సూర్య ):-



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు తక్షణమే యూనిఫామ్స్ అందించాలని బీఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై నేటికి నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇప్పటివరకు యూనిఫామ్స్ అందించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్నారని, వారికి అవసరమైన యూనిఫామ్స్‌ను సకాలంలో అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే విద్యార్థులకు యూనిఫామ్స్ అందించాల్సి ఉండగా, నాలుగు నెలలు గడిచినా వాటి పంపిణీ జరగకపోవడం బాధాకరమన్నారు. దీనివల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యార్థుల సమస్యల పరిష్కారం విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బొడ్డుపల్లి కృష్ణ విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యార్థులందరికీ వెంటనే యూనిఫామ్స్ అందించాలని, విద్యార్థుల సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు



## నాగర్‌కర్నూల్



## బీజేపీ ఆఫీసులపై దాడులకు నిరసనగా గట్టుప్పల్లో దిష్టి బొమ్మ దగ్ధం

గట్టుప్పల.సెప్టెంబర్ 1.వార్త వేదిక సూర్య:

నల్గొండ జిల్లా కార్యాలయంపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి తల్లి నివాసంపై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడికి నిరసనగా గట్టుప్పల మండల కేంద్రం లో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జిల్లా మంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దాడులు జరుగుతున్న సమయంలో పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారని ఆరోపించారు. 60 ఏళ్ల దాటిన మహిళపై దాడి చేయడం దారుణమన్నారు.దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాపోలు గోపీనాథ్, చిలువేరు దుర్గయ్య, విరమల్ల రాజు, పగిల్లా శంకర్,తిరాందాసు ఆంజనేయులు,కొంగరి పాండు, ఇడం రాజు బీజేపీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజల సహకారంతో ఏఐవైఎఫ్ మహాసభలకు మాస్‌ఫండ్ సేకరణ

భువనగిరి టౌన్, సెప్టెంబర్ 1 వార్త వేదిక సూర్య



యాదగిరిగుట్టలో సెప్టెంబర్ 8, 9, 10 తేదీల్లో నిర్వహించనున్న ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర మూడో మహాసభలను విజయవంతం చేయాలనే లక్ష్యంతో భువనగిరి పట్టణంలో మాస్‌ఫండ్ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఐవైఎఫ్ నాయకులు యువత, ప్రజలను కలిసి మహాసభల ప్రాధాన్యతను వివరించి స్వచ్ఛందంగా విరాళాలను సేకరించారు.

ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నేర్లకంటి శ్రీకాంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీకాంత్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమ్రాన్ మాట్లాడుతూ.. యువత సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ విద్య, ఉపాధి, సామాజిక సమానత్వం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఏఐవైఎఫ్ పనిచేస్తోందన్నారు.

దేశంలో నిరుద్యోగం పెరుగుతున్న నేపథ్యంలో యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు. ప్రభుత్వాలు యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు విద్యారంగంలోని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. యువత తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

యాదగిరిగుట్టలో జరగనున్న రాష్ట్ర మూడో మహాసభల్లో యువత ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై విస్తృతంగా చర్చించి, భవిష్యత్ ఉద్యమాలకు కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. మహాసభలను విజయవంతం చేసేందుకు ప్రజలు, యువత తమవంతు సహకారం అందించాలని కోరారు. ప్రజల నుంచి సేకరించిన విరాళాలను మహాసభల నిర్వహణతో పాటు ఉద్యమ కార్యక్రమాలకు వినియోగిస్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమ్రాన్ తెలిపారు. మాస్‌ఫండ్ సేకరణ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎండీ నయీమ్, జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు సుద్దాల సాయికుమార్, జిల్లా నాయకులు సిరిపంగి ఆంజనేయులు, జిట్టా నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

చౌటుప్పల్ సెప్టెంబర్ 1 వార్తావేదిక సూర్య



భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా కార్యాలయంలో మరియు జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి ఇంటి దగ్గర నిన్న సాయంత్రం కాంగ్రెస్ నాయకులు బిజెపి కార్యాలయంలో రాళ్లు రువ్వి ఫర్నిచర్ ధ్వంసం చేసినందుకు అదేవిధంగా జిల్లా అధ్యక్షుల ఇంటిపై దాడి చేసి వాళ్ళ అమ్మను మామయ్యను కొట్టి టీవీ ఫ్రిడ్జ్ ఫర్నిచర్ తదితర వస్తువులు ధ్వంసం చేసినందుకు నిరసనగా మంగళవారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధి వలిగొండ చౌరస్తాలో తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. అదేవిధంగా తెలంగాణ లో ఉన్న జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు ఫర్నిచర్ ధ్వంసం చేస్తున్నారు కావున చౌటుప్పల్ మున్సిపల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది కాంగ్రెస్ నాయకులు ఈ విధంగా చేస్తే ప్రజలు తిరగబడి మీ గోరి కడతారని ఈ విధంగా బిజెపి శ్రేణులు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడల బిక్షం గౌడ్ మున్సిపల్ అధ్యక్షులు కడారి కల్పన యాదవ్ సీనియర్ నాయకులు రమణగోని శంకరయ్య ముత్యాల భూపాల్ రెడ్డి ఉబ్బు బిక్షపతి బాతరాజు సత్యం పోలోజు శ్రీధర్ బాబు కౌన్సిలర్లు బుడ్డ సురేష్ పోలపల్లి లక్ష్మీ ముత్తయ్య సీనియర్ నాయకులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి ఉడుగు యాదయ్య గౌడ్ కాసుల వెంకటేశం కడారి ఐలయ్య ఆలే చిరంజీవి దిండు భాస్కర్ పబ్బు వంశీ కట్ట కృష్ణ బాతరాజు సంజీవ బత్తుల జనార్ధన్ తూర్పునూరి లక్ష్మణ్ గుండబోయిన వేణు వంగాల రమాకాంత్ వరగంటి భాను ప్రకాష్ ఊస్కాగుల నాగరాజు శ్రీధర్ గౌతమ్ శేఖర్ రెడ్డి వెంకట్ రెడ్డి భూత్ అధ్యక్ష కార్యదర్శులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ప్రతి ప్రభుత్వ సేవను ప్రజలకు చేరువ చేయడమే కాంగ్రెస్ ప్రజా పాలన ధ్యేయం

**దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో 5 పడకల నుంచి 10 పడకలకు డయాలసిస్ కేంద్రం విస్తరణ -- సదరం క్యాంపు, అంబులెన్స్ ప్రారంభంవ**

**త్వరలో దేవరకొండలోనే వెహికల్ రిజిస్ట్రేషన్ సేవలు.. కొత్త మండలాలకు ఇంటిగ్రేటెడ్ మండల కార్యాలయాల సముదాయాలు**

**దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

దేవరకొండ, సెప్టెంబర్ 1 (వార్త వేదిక సూర్య )



ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా దేవరకొండ నియోజకవర్గంలో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు, ప్రభుత్వ సౌకర్యాలు అందుబాటులోకి తీసుకువచ్చే దిశగా పలు కీలక కార్యక్రమాలు చేపట్టినట్లు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలిపారు.

దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో గతంలో 5 పడకల సామర్థ్యంతో ఉన్న డయాలసిస్ కేంద్రాన్ని 10 పడకలకు విస్తరించి అవసరమైన వైద్య పరికరాలు, మౌలిక సదుపాయాలతో అందుబాటులోకి తీసుకువచ్చారు. జిల్లా కలెక్టర్ శ్రీ చంద్రశేఖర్ డి ఎం హెచ్ ఓ ఆర్డీవో , వైద్యాధికారులు, వైద్య సిబ్బందితో కలిసి ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ కేంద్రాన్ని ప్రారంభించారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి ప్రజలు డయాలసిస్ కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా దేవరకొండలోనే మెరుగైన వైద్య సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతులు పెంచడంతో పాటు, పేదలకు ఉచితంగా నాణ్యమైన వైద్యం అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

దివ్యాంగులకు సదరం సేవలు ఇక దేవరకొండలోనే

దివ్యాంగులు పింఛన్ తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందేందుకు అవసరమైన సదరం సర్టిఫికెట్ కోసం గతంలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి వెళ్లాల్సి వచ్చేదని , దీనివల్ల దివ్యాంగులు, వారి కుటుంబ సభ్యులు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారని ఎమ్మెల్యే తెలిపారు

ఈ సమస్యను గుర్తించి, దివ్యాంగులకు సేవలను వారి ఇంటి ముంగిటకు తీసుకువచ్చే ఉద్దేశంతో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలోనే వారానికి రెండు రోజులు సదరం క్యాంపులు నిర్వహించే విధంగా ప్రత్యేక కేంద్రాన్ని జిల్లా కలెక్టర్, వైద్యాధికారులతో కలిసి ప్రారంభించినట్లు చెప్పారు.

దివ్యాంగులు సర్టిఫికెట్ కోసం నల్లగొండకు వెళ్లాల్సిన పరిస్థితి ఇక ఉండకూడదు. ప్రయాణ ఖర్చులు, సమయం, శారీరక ఇబ్బందులు తగ్గించి.. ప్రభుత్వ సేవలు వారికి మరింత చేరువ చేయాలన్నదే మా ఉద్దేశం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ ప్రారంభం

అత్యవసర పరిస్థితుల్లో రోగులకు తక్షణ వైద్య సేవలు అందించేందుకు దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్ టి ఏ ఆధ్వర్యంలో అంబులెన్స్ సేవలను ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ జిల్లా కలెక్టర్ శ్రీ చంద్రశేఖర్ ఆర్డీవో వైద్యాధికారులు, వైద్య సిబ్బందితో కలిసి ప్రారంభించారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. అత్యవసర వైద్య పరిస్థితుల్లో ఒక్క నిమిషం కూడా ఎంతో విలువైనదని, రోగులను సకాలంలో ఆసుపత్రికి తరలించేందుకు అంబులెన్స్ సేవలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. రోగుల ప్రాణాలను కాపాడటమే ప్రభుత్వ వైద్య వ్యవస్థ ప్రధాన లక్ష్యంగా ఉండాలని, దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిని మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

దేవరకొండలో వైద్య సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత

దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధితో తనకు ఉన్న అనుబంధాన్ని ఎమ్మెల్యే గుర్తుచేశారు. 2009లో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయడానికి కృషి చేశాననిలి తెలిపారు. అనంతరం ప్రభుత్వ స్థాయిలో జరిగిన ప్రయత్నాలతో ఆసుపత్రి విస్తరణకు మార్గం సుగమమైందన్నారు.

గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు దేవరకొండ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ఆసుపత్రి విస్తరణకు కృషి చేశాను. ఇప్పుడు మళ్లీ ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రేవంత్ రెడ్డి గారి ప్రజా పాలనలో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిని మరింత బలోపేతం చేస్తున్నాం. ప్రజల ఆరోగ్యం విషయంలో ఎక్కడా రాజీపడే ప్రసక్తే లేదు" అని బాలు నాయక్ అన్నారు.

ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాలు మరింత చేరువ కావాలి

దేవరకొండ నియోజకవర్గంలో పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. గతంలో ఆర్డీవో కార్యాలయం మిర్యాలగూడలో ఉండగా, దేవరకొండకు ఆర్డీవో కార్యాలయం తీసుకురావడానికి తాను చేసిన కృషి ఫలించిందని గుర్తుచేశారు

ప్రస్తుతం కొత్తగా ఏర్పడిన మండలాల్లో ప్రజలు వివిధ ప్రభుత్వ శాఖల కోసం వేర్వేరు ప్రాంతాలకు తిరగాల్సిన అవసరం లేకుండా ఒకే చోట అన్ని శాఖల సేవలు అందే విధంగా ఇంటిగ్రేటెడ్ మండల కార్యాలయాల సముదాయాలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

వాహన రిజిస్ట్రేషన్ సేవలు కూడా దేవరకొండలోన

ప్రస్తుతం దేవరకొండ నియోజకవర్గ ప్రజలు వాహనాల రిజిస్ట్రేషన్ తదితర పనుల కోసం మిర్యాలగూడకు వెళ్లాల్సి వస్తోందని, దీనివల్ల ప్రజలకు సమయం, డబ్బు వృథా అవుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు.

"దేవరకొండ ప్రజలు వాహన రిజిస్ట్రేషన్ కోసం మిర్యాలగూడకు వెళ్లాల్సిన అవసరం లేకుండా దేవరకొండలోనే ఈ సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన అన్ని ప్రక్రియలను పూర్తి చేశాం. త్వరలోనే దేవరకొండలోనే సంబంధిత కార్యాలయాన్ని ఏర్పాటు చేసి సేవలు అందిస్తాం" అని తెలిపారు.

దేవరకొండ అభివృద్ధే లక్ష్యం

రేవంత్ రెడ్డి గారి ప్రజా పాలనలో దేవరకొండ నియోజకవర్గానికి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పెద్ద ఎత్తున తీసుకురావడానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే బాలు నాయక్ తెలిపారు.

ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా నెరవేర్చే దిశగా ముందుకు వెళ్తున్నాం. వైద్యం, విద్య, సాగునీరు, రహదారులు, తాగునీరు, ప్రభుత్వ కార్యాలయాలు, సంక్షేమ పథకాలు.. ఇలా ప్రతి రంగంలో దేవరకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం. నా హయాంలోనే సాధ్యమైనంత ఎక్కువ అభివృద్ధి పనులు పూర్తి చేసి దేవరకొండను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తాను"అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా, పారదర్శకంగా, అందుబాటులో ఉండేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు

ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ బీ చంద్రశేఖర్ డి ఎం హెచ్ ఓ దేవరకొండ ఆర్ డి ఓ , పట్టణ మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మెన్లు ఆలంపల్లి నర్సింహా, వడ్త్య దేవేందర్, హన్మంత్ వెంకటేష్ గౌడ్, దేవరకొండ మండల అధ్యక్షుడు మరుపాకుల సురేష్ గౌడ్, కౌన్సిలర్లు, వివిధ మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఆర్టిఐ నాయకులు, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# చౌటుప్పల్ ప్రజల సహనాన్ని పరీక్షించవద్దు

**- హైవే నిర్మాణ పనులు వేగవంతం చేయాలి**

**ముందుగా అండర్‌పాస్‌లు, కనెక్టివిటీ రోడ్లు నిర్మించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి**

**లేకపోతే హైవేపై ఉన్న కాంగ్రెస్ కార్యాలయం ముందు ధర్నాకు సిద్ధం**

**బీసీవై పార్టీ రాష్ట్ర పిఎసి సభ్యులు డాక్టర్ చిలకల శ్రీనివాస్ యాదవ్ హెచ్చరిక**

చౌటుప్పల్ సెప్టెంబర్ 1 వార్తా వేదిక సూర్య

చౌటుప్పల్ పట్టణంలో జరుగుతున్న జాతీయ రహదారి నిర్మాణ పనులు అత్యంత నెమ్మదిగా కొనసాగుతుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బి సి వై పార్టీ రాష్ట్ర పిఎసి సభ్యులు డాక్టర్ చిలకల శ్రీనివాస్ యాదవ్ మంగళవారం ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

చౌటుప్పల్ పట్టణం మధ్యలో జరుగుతున్న హైవే నిర్మాణ పనులు ఎప్పుడు పూర్తవుతాయో తెలియని పరిస్థితి నెలకొన్నదని ఆయన అన్నారు. ఇప్పటికే చాలా కాలంగా కొనసాగుతున్న పనుల కారణంగా ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని తెలిపారు.

ముఖ్యంగా రహదారికి ఇరువైపులా నివసిస్తున్న ప్రజలకు సరైన అండర్‌పాస్‌లు, కనెక్టివిటీ రోడ్లు నిర్మించకుండా హైవే నిర్మాణ పనులు చేపట్టడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని డాక్టర్ చిలకల శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.

ఒక వైపు నుండి మరో వైపుకు వెళ్లాలంటే సమీపంలో దారి లేక ప్రజలు సుమారు రెండు కిలోమీటర్లు తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, చిన్న వ్యాపారులు ప్రతిరోజూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.

హైవే నిర్మాణ సంస్థకు సంబంధించిన ఆర్థిక, పరిపాలనా లేదా ఇతర సమస్యలు ఏమైనా ఉంటే వాటిని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లు పరిష్కరించుకోవాలని, వారి సమస్యల భారాన్ని సామాన్య ప్రజలపై మోపడం సమంజసం కాదని డాక్టర్ చిలకల శ్రీనివాస్ యాదవ్ ప్రశ్నించారు.

ఇంకెన్ని నెలలు ఈ నిర్మాణ పనులు కొనసాగిస్తారో స్పష్టమైన గడువు ప్రకటించాలని డిమాండ్ చేశారు. పనులు నత్తనడకన సాగుతుండగా ప్రజలు మాత్రం ప్రతిరోజూ ఇబ్బందులు పడటం




ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

చౌటుప్పల్ పట్టణంలోని అనేక చిన్న, మధ్య తరహా వ్యాపార సంస్థలు హైవే నిర్మాణ పనుల కారణంగా తీవ్రంగా నష్టపోతున్నాయని తెలిపారు. సరైన రాకపోకలు లేకపోవడం, దుమ్ము, ట్రాఫిక్ సమస్యలు, మార్గాల మూసివేత కారణంగా స్థానిక వ్యాపారాలు పూర్తిగా దెబ్బతింటున్నాయని అన్నారు.

చిన్న, చితక వ్యాపారులు రోజువారీ ఆదాయం లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి కుటుంబాల పరిస్థితిని కూడా అధికారులు మానవతా దృక్పథంతో ఆలోచించాలని డాక్టర్ చిలకల శ్రీనివాస్ యాదవ్ కోరారు.

ప్రజల సౌకర్యం కంటే నిర్మాణ పనుల వేగం ముఖ్యమా? లేక ప్రజల ప్రాణాలు, జీవనోపాధి ముఖ్యమా? అని ప్రశ్నించారు.

ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు సంబంధిత జాతీయ రహదారి అధికారులు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు.

పార్లమెంట్ సభ్యులు కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి , శాసనసభ్యులు కొమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే జోక్యం చేసుకోవాలని డాక్టర్ చిలకల శ్రీనివాస్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.

ప్రజల ఇబ్బందులను స్వయంగా పరిశీలించి, సంబంధిత హైవే అధికారులు మరియు నిర్మాణ సంస్థతో సమావేశమై ఈ నెలలోనే హైవే నిర్మాణ పనులు పూర్తి చేయడానికి స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని కోరారు.

అలాగే హైవే నిర్మాణ పనులు పూర్తయ్యే వరకు ప్రజల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందుగా అవసరమైన ప్రాంతాల్లో అండర్‌పాస్‌లు, సర్వీస్ రోడ్లు మరియు కనెక్టివిటీ రోడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు.

ప్రజలకు ప్రత్యామ్నాయ మార్గాలు కల్పించకుండా, సరైన కనెక్టివిటీ లేకుండా రహదారిని పూర్తిగా విభజించడం వల్ల చౌటుప్పల్ పట్టణ ప్రజల జీవన విధానం తీవ్రంగా ప్రభావితమవుతోందని ఆయన తెలిపారు.

ప్రజల సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు మరియు సంబంధిత అధికారుల బాధ్యత అని, చౌటుప్పల్ ప్రజల సహనాన్ని పరీక్షించవద్దని డాక్టర్ చిలకల శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు.

సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి హైవే పనులను వేగవంతం చేయడంతో పాటు ముందుగా అండర్‌పాస్‌లు, కనెక్టివిటీ రోడ్లు ఏర్పాటు చేసి ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.

లేనిపక్షంలో చౌటుప్పల్ ప్రజల తరపున ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమ కార్యాచరణ చేపట్టాల్సి వస్తుందని తెలిపారు.

ప్రజల సమస్యలను ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు మరియు హైవే అధికారులు నిర్లక్ష్యం చేస్తే, చౌటుప్పల్ హైవేపై , కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమానికి సిద్ధమవుతామని దీజ్ పార్టీ రాష్ట్ర పిఎసి సభ్యులు డాక్టర్ చిలకల శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చౌటుప్పల్ ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బి సి వై పార్టీ చౌటుప్పల్ మండల అధ్యక్షులు ఎం.డి. జావేద్, ప్రధాన కార్యదర్శి సర్వైల్ శ్రీనివాస్, అదేపు బిక్షపతి, మారుతి వికాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2 సంచిక : 105
బుధవారం 02 సెప్టెంబర్ 2026



## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఆర్థిక సాయం..

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 1 (వార్త వేదిక సూర్య):

మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్ మండలం తిరుమలాపూర్ గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో తీవ్రంగా నష్టపోయిన భీమయ్య కుటుంబాన్ని మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి పరామర్శించారు. అగ్ని ప్రమాదం కారణంగా కుటుంబం ఎదుర్కొన్న నష్టాన్ని అడిగి తెలుసుకుని బాధిత కుటుంబానికి అండగా నిలిచారు.

ఈ సందర్భంగా భీమయ్య కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని లక్ష్మారెడ్డి భరోసా ఇచ్చారు. ప్రమాదంలో జరిగిన నష్టంపై విచారం వ్యక్తం చేస్తూ, ఇలాంటి కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు సమాజం అండగా నిలవాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొని బాధిత కుటుంబానికి తమ సానుభూతిని తెలిపారు.

## పీఆర్‌టీయూ--టీఎస్ మహాధర్నాకు భారీగా తరలివెళ్లిన ఉపాధ్యాయులు

మహబూబ్‌నగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 1 (వార్త వేదిక సూర్య):



ఉద్యోగ, ఉపాధ్యాయులకు శాపంగా మారిన సీపీఎస్‌ను రద్దు చేయాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని, సత్వరమే పీఆర్సీని ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పీఆర్‌టీయూ--టీఎస్ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నాచౌక్‌లో నిర్వహించిన మహాధర్నాకు మహబూబ్‌నగర్ జిల్లా నలుమూలల నుంచి ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు.

ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి మార్గదర్శనంలో పీఆర్‌టీయూ--టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పులగం శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బిక్షం గౌడ్‌ల పిలుపుతో జిల్లా అధ్యక్షులు జి. మదన్‌మోహన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి జి. సుధాకర్‌రెడ్డి, గౌరవ అధ్యక్షులు వి. బుచ్చారెడ్డి నేతృత్వంలో ఆయా మండలాల బాధ్యుల ఆధ్వర్యంలో వేలాది మంది ఉపాధ్యాయులు హైదరాబాద్‌కు బయలుదేరారు.

మహబూబ్‌నగర్ నుంచి తరలివెళ్లిన వందలాది వాహనాలను జిల్లా బాధ్యులు మదన్‌మోహన్ యాదవ్, సుధాకర్‌రెడ్డి, బుచ్చారెడ్డిలు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, డిమాండ్లు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

మహాధర్నాను విజయవంతం చేసేందుకు జిల్లాలోని వివిధ మండలాల నుంచి భారీగా తరలివచ్చిన ఉపాధ్యాయులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ--టీఎస్ రాష్ట్ర సోషల్ మీడియా కమిటీ సభ్యులు లయన్ అశ్విని చంద్రశేఖర్‌తో పాటు రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు గుడ్ న్యూస్

సెప్టెంబర్ 01వనపర్తి( వార్తా వేదిక సూర్య ) :



వనపర్తి వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ భవనంలోని RSETI లో నిరుద్యోగ యువతకు ఉచితంగా సీసీ కెమెరాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు డైరెక్టర్ అనిల్ కుమార్ తెలిపారు. ఆసక్తి గలవారు గూజ మెమో, ఆధార్, రేషన్ కార్డు, కులం సర్టిఫికెట్, బ్యాంకు పాసుబుక్ జిరాక్స్, 3 ఫొటోలతో ఈనెల 17లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. వివరాలకు 8522088978, 7981684174 సంప్రదించవచ్చు అన్నారు.

# యన్మన్‌గండ్ల పాఠశాలలో ఉచిత షూ, బెల్టుల పంపిణీ



### విద్యార్థుల సౌకర్యం కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలి.

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 1 (వార్త వేదిక సూర్య):

నవాబుపేట మండలంలోని యన్మన్‌గండ్ల గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత షూ, బెల్టులను పంపిణీ చేశారు. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు షూ, బెల్టులను అందజేసి, వాటి ప్రాధాన్యతను వివరించారు. ప్రభుత్వం విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు వారి సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.

విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరవుతూ, క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని పాఠశాల చైర్మన్ అనూష, గ్రామ సర్పంచ్ రంజిత్ కుమార్ గౌడ్, ఉపసర్పంచ్ హనుమంతు నాయక్, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసులు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత షూ, బెల్టులను విద్యార్థులు జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని, చదువుతో పాటు పాఠశాల నియమ నిబంధనలను పాటిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడంతో పాటు అవసరమైన సౌకర్యాలను అందించడం అభినందనీయమని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి శ్రీనివాసులు, పాఠశాల చైర్మన్ అనూష, గ్రామ సర్పంచ్ రంజిత్ కుమార్ గౌడ్, ఉపసర్పంచ్ హనుమంతు నాయక్, వార్డు మెంబర్ బాలయ్య, మాజీ ఉపసర్పంచ్ రఘువీర్, గ్రామ పెద్దలు రామస్వామి, రవి, శేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, బాలికల భద్రతకు షీ టీమ్స్-- ఏ హెచ్ టి యు ప్రత్యేక నిఘా..

### విద్యాసంస్థలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, రద్దీ ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణ..

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 1 (వార్త వేదిక సూర్య):




మహబూబ్‌నగర్ జిల్లాలో మహిళలు, బాలికలు, విద్యార్థినుల భద్రతకు షీ టీమ్స్ నిరంతరం పనిచేస్తున్నాయని జిల్లా ఎస్పీ శ్రీమతి డి.జానకి, ఐపీఎస్ తెలిపారు. మహిళల భద్రతకు ముప్పు కలిగించే ఘటనలను అరికట్టేందుకు విద్యాసంస్థలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ఇతర రద్దీ ప్రాంతాల్లో సివిల్ దుస్తుల్లో ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.

ఆగస్టు నెలలో షీ టీమ్స్‌కు 20 ఫిర్యాదులు అందగా, 18 మందికి కౌన్సెలింగ్ ఇచ్చారు. 17 మందిని రెడ్‌హ్యాండెడ్‌గా అదుపులోకి తీసుకోగా, 3 ఈ-పెట్టీ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే జిల్లాలో 35 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, 70 హాట్‌స్పాట్ ప్రాంతాల్లో నిరంతరం నిఘా కొనసాగించినట్లు పేర్కొన్నారు.

**ఈవ్‌టీజింగ్‌పై ప్రత్యేక దృష్టి..**

ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, పోక్సో చట్టం, సైబర్ నేరాలు, బాల్యవివాహాలు, గుడ్ టచ్--బ్యాడ్ టచ్, సెల్ఫ్ డిఫెన్స్ తదితర అంశాలపై విద్యార్థులు, మహిళలకు అవగాహన కల్పిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. మహిళలు, బాలికలను ఎవరైనా వేధించినా, అవహేళనగా మాట్లాడినా లేదా వెంబడించినా వెంటనే షీ టీమ్ నంబర్ 8712659365 లేదా డయల్-100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచి, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**మానవ అక్రమ రవాణా, బాల కార్మిక వ్యవస్థపై ఏ హెచ్ టి యు నిఘా..**

మానవ అక్రమ రవాణా, బాల కార్మిక వ్యవస్థను అరికట్టేందుకు ఏ హెచ్ టి యు బృందం, సురక్ష పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో ఆగస్టు నెలలో పాఠశాలలు, కళాశాలలు, గ్రామాల్లో 18 అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు.

మానవ అక్రమ రవాణా, బాల కార్మిక వ్యవస్థ, బాల్యవివాహాలు, బాలల అక్రమ దత్తత, మహిళలు--బాలికలపై జరుగుతున్న నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. మైనర్ పిల్లలను పనిలో పెట్టుకోవడం, పిల్లలను అమ్మడం--కొనడం లేదా అక్రమ దత్తతకు మధ్యవర్తిత్వం చేయడం చట్టరీత్యా నేరమని పోలీసులు హెచ్చరించారు.

పిల్లలను దత్తత తీసుకోవాలనుకునే వారు ప్రభుత్వం నిర్దేశించిన సి ఏ అర్ ఏ విధానం ద్వారా మాత్రమే దత్తత ప్రక్రియను చేపట్టాలని సూచించారు. మానవ అక్రమ రవాణా, బాల కార్మికులు, బాల్యవివాహాలు తదితర అంశాలపై సమాచారం ఉంటే డయల్-100, ఏ హెచ్ టి యు నంబర్ 8712680066 లేదా చైల్డ్‌లైన్ 1098కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు. సమాచారదారుల వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన... హమారా ప్రసాద్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి



### ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకుల డిమాండ్..

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 1 (వార్త వేదిక సూర్య):

భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, ఆయనను కించపరిచే విధంగా పుస్తకం రాయడానికి ప్రయత్నిస్తున్న హమారా ప్రసాద్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం అంబేద్కర్ కళాభవన్ ఆవరణలో సంఘాల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను "కల్పిత నాయకుడు"గా అభివర్ణిస్తూ పుస్తకాన్ని ప్రచురించేందుకు ప్రయత్నించడం తీవ్రంగా అభ్యంతరకరమన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు దేశంలోని కోట్లాది మంది అంబేద్కరిస్టులు, బహుజనుల మనోభావాలను దెబ్బతీస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా, ఒక వర్గం ప్రజల మనోభావాలను కించపరిచే విధంగా వ్యవహరించే వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. హమారా ప్రసాద్‌ను వెంటనే అరెస్ట్ చేయడంతో పాటు, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో టీ.ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు సిరసినోళ్ల బాలరాజ్ మాదిగ, గౌరవ అధ్యక్షులు బోయపల్లి నర్సిములు, దళిత నాయకులు బొక్కి రాములు, కొండన్న, బహుజన నాయకులు జుట్ల రవి కుమార్, అలాగే ఎల్‌హెచ్‌పీఎస్ ఎస్టీ సంఘాల నాయకులు చందర్ నాయక్, యాదగిరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# మహబూబ్‌నగర్



## మిడ్జిల్ మండలంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

### మసీగుండ్లపల్లి, వాడియాల, వేముల గ్రామాల్లో లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 1 (వార్త వేదిక సూర్య ):



జడ్చర్ల నియోజకవర్గంలోని మిడ్జిల్ మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం కొనసాగింది. మసీగుండ్లపల్లి, వాడియాల, వేముల గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులకు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం అర్హులైన పేద కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తూ సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తామని తెలిపారు.

మసీగుండ్లపల్లి గ్రామంలో విద్యుత్ సమస్యను పరిష్కరించేందుకు సబ్‌స్టేషన్ మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇకపై విద్యుత్ కోతలు లేకుండా గ్రామానికి నాణ్యమైన విద్యుత్ అందించడంతో పాటు అవసరమైన అభివృద్ధి పనులను చేపడతామని తెలిపారు.

అలాగే వాడియాల, వేముల గ్రామాల అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రాఖీ పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యేకు రాఖీ కట్టిన మేయర్

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 1 (వార్త వేదిక సూర్య):



పవిత్ర రాఖీ పౌర్ణమి సందర్భంగా మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ ముదిరాజ్ ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డికి రాఖీ కట్టి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి సోదర సోదరీమణుల మధ్య ఆత్మీయత, అనుబంధం, పరస్పర గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డికి రాఖీ కట్టి, ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

## జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

ఖమ్మం సెప్టెంబర్ 1. (వార్త వేదిక సూర్య)

ఖమ్మం లో సెప్టెంబర్ 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేసి, గరిష్ఠ సంఖ్యలో కేసుల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌చార్జి చైర్మన్ డా. జి.వి. మహేష్ నాథ్ సూచించారు. జాతీయ లోక్ అదాలత్ నేపథ్యంలో ఖమ్మం యూనిట్ పరిధిలోని ఎస్‌హెచ్‌ఓలతో ఆయన సమావేశం నిర్వహించారు. రాజీకి అవకాశం ఉన్న కేసులను ముందుగానే గుర్తించి, సంబంధిత కక్షిదారులను లోక్ అదాలత్‌కు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేసి, వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి పి. దేవి మనస, ఖమ్మం యూనిట్‌కు చెందిన ఎస్‌హెచ్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి

- మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ, మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ డిమాండ్





**భువనగిరి, సెప్టెంబర్ 1 ,వార్త వేదిక సూర్య** ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీ సిటీ కోత్వాలి పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసిన కేసును వెంటనే ఎత్తివేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ డిమాండ్ చేశారు. ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి, టీపీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆదేశాల మేరకు మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో భువనగిరి వినాయక చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహం సమీపంలో శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీపై నమోదు చేసిన కేసును వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేపట్టారు. మున్సిపల్ చైర్మన్ తంగడపల్లి శ్రీవాణి రవికుమార్. నీలం పద్మ మాట్లాడుతూ.. కుల ఆధారిత వివక్ష, దళితులపై జరుగుతున్న అఘాయిత్యాలకు వ్యతిరేకంగా మాట్లాడుతున్న రాహుల్ గాంధీని అణచివేయడానికి బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరించడం ఆందోళనకరమన్నారు. హల్ద్వానీ ర్యాలీ వేదిక వద్ద బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు కుల వివక్షను ప్రతిబింబించేలా వ్యవహరించారని, దీనిపై రాహుల్ గాంధీ స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేశారని తెలిపారు. అలాంటి ఘటనలకు బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సింది పోయి రాహుల్ గాంధీపై కేసు నమోదు చేయడం సరికాదన్నారు. దళితులపై కులవివక్ష, అఘాయిత్యాలకు వ్యతిరేకంగా మాట్లాడే గొంతులను అణచివేయడం ప్రజాస్వామ్యానికి ముప్పని నీలం పద్మ అన్నారు. హల్ద్వానీలో గంగాజలంతో శుద్ధి కార్యక్రమానికి పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మహిళా కాంగ్రెస్ డిమాండ్ చేస్తోందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీ వాణి, రాష్ట్ర కార్యదర్శి పావని కవిత, బ్లాక్ అధ్యక్షురాళ్లు సుధారాణి, సరూప రాణి, సంగీత, మండల అధ్యక్షురాలు రజిత, కె. లత, మమత, దీప, ఝాన్సీ, రేణుక, భువనగిరి పట్టణ అధ్యక్షురాలు కవిత, పీసీసీ డెలిగేట్ తంగళ్లపల్లి రవి, సేవాదళ్ పిట్టల బాలరాజు, రవి, కాలే నరసింహతో పాటు మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.



## యాదాద్రి భువనగిరి

# ఘనంగా ఎల్ఐసి 70 వ వార్షికోత్సవ వేడుకలు





**హైదరాబాద్. సెప్టెంబరు 1(వార్త వేధిక సూర్య):–** భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ ఐ సి )70 వ వార్షికోత్సవ వేడుకలు సౌత్ జోనల్ కార్యాలయం లో మంగళవారం ఘనంగా ప్రారంభమ య్యాయి. తెలం గాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన ప్రధాన కార్యాలయంలో జోనల్ మేనేజర్ శ్రవణ్ రమేష్ ఆధ్వర్య ంలో ఈ వేడుకలు ప్రారంభమ య్యాయి, ఈ వేడుకలకు ప్రముఖ వ్యాపారవేత్త వాసవి కన్స్ట్రక్షన్స్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ యర్రం విజయకుమార్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెంది న రీజనల్ మేనేజర్లు, అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎల్ఐసి కి విలువైన పాలసీ దారుడుగా ఎన్నో సంవత్సర సంవత్సరాలుగా అనుబంధం ఉ న్న ఎర్రం విజయ్ కుమార్ మాట్లాడుతూ త్వరలో శతాబ్ది ఉత్సవాలను జరుపుకునే విధంగా ముందుకు సాగాలని కోరుకుంటున్నాను అని విజయ్ కుమార్ తెలిపారు. ఎల్ఐసి అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న ఉద్యోగులు, మార్కెటింగ్ ఏజెంట్లు, డెవలప్మెంట్ ఆఫీసర్లను, ఎల్ఐసి ఏజెంట్లను ఆయన అభినందించారు. ఎల్ఐసి గ్యారెంటీకి,విశ్వాసానికి, పవిత్రతకు, ఆర్థిక భద్రతకు ప్రత్యేకంగా నిలిచిన సంస్థ ఎల్ఐసి అని ఆయన తెలిపారు. పిల్లల భవిష్యత్తుకు, విద్యాభ్యాసం, ఉన్నత విద్య, వివాహం, కుటుంబార్థిక భద్రతకు, పదవి విరమణ అనంతరం ఎల్ఐసి ఎంతో అవసరమని చెప్పారు. ఎల్ఐసి 70 వార్షికోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా సందర్భం సేవలు అందిస్తున్న తెలియజేశారు. అదేవిధంగా జీవిత బీమా సంస్థను విశ్వసించే తమ కష్టార్జిత సంపాదనను పొదుపుగా భద్రత పొందుతున్న కోట్లాదిమంది పాలసీదారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కౌటికే విఠల్ మాట్లాడుతూ ఎల్ఐసి సంస్థలు నిజమైన బలం అసలైన ముఖచిత్రం జీవిత బీమా అని కౌటికె విటల్ తెలిపారు. ఏజెంట్లు సంతృప్తిగా ఉత్సాహంగా పనిచేసినప్పుడే సంస్థ మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు.

# ఇందిరా పార్క్ ధర్నాకు బయలుదేరిన పిఆర్ టి యు నాయకులు



**మోత్కూరు సెప్టెంబర్ 01 (వార్త వేదిక సూర్య):** ఉపాధ్యాయులకు సంబంధించి సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పి. ఆర్.టి.యు రాష్ట్ర కమిటీ హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద మంగళవారం చేపట్టిన ధర్నాకు మోత్కూరు పి.ఆర్ టి.యు. నాయకులు బయలు దేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పి.ఆర్.టి.యు. మాస పత్రిక ఉప సంపాదకులు ధర్మారపు వెంకటయ్య, మండల అధ్యక్ష కార్యదర్శులు గాదె వెంకటేశ్వర్లు పసునూరి సుధాకర్, నాయకులు ఎదురుగా సుధీర్ రెడ్డి, బత్తిని రామకృష్ణ ,గంధం శ్రీనివాసరావు, కడారి నర్సయ్య,వి ప్రవీణ్ కుమార్ ఎస్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూరు గీత కార్మిక సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల



**మోత్కూరు, సెప్టెంబర్ 01 ( వార్త వేదిక సూర్య) :** మోత్కూరు కల్లు గీత పారిశ్రామిక సంఘం (టి 455 /హెచ్) ఎన్నికల నోటిఫికేషన్ మంగళవారం స్థానిక సంఘం ఆవరణంలో జిల్లా కో ఆపరేటివ్ సీనియర్ ఇన్స్పెక్టర్ బి విజయకృష్ణ విడుదల చేశారు. అనంతరం గీత కార్మికుల నాయకులకు నోటిఫికేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 7 జనరల్ స్థానాలతో పాటు 2 మహిళ స్థానాలు మొత్తం 9 డైరెక్టర్ల స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 5,7,8 తేదీలలో (3 రోజుల పాటు ) స్థానిక గీత కార్మిక సంఘ భవనంలో ఉదయం 11 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామన్నారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు తమ ఆధార్ కార్డ్,2 ఫోటోలు,కుల ధ్రువీకరణ పత్రంతో పాటు రూ.750 నామినేషన్ ఫీజు చెల్లించాలని సూచించారు. ఈ నెల 9న నామినేషన్ల పరిశీలన, 10 న నామినేషన్ల ఉపసంహరణ, అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఒక వేళ 9 నామినేషన్లు వస్తే ఏకగ్రీవ ఎన్నిక ప్రకటన, 9 స్థానాలకు అదనంగా నామినేషన్లు దాఖలు అయితే పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎన్నికల గుర్తుల కేటాయింపు, ఈ నెల 15 న ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు బ్యాలెట్ పద్ధతిన గీత కార్మిక సంఘం లో ఎన్నిక నిర్వహించి, పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపు నిర్వహించి ఫలితాలు అధికారికంగా ప్రకటిస్తామని ఎన్నికల అధికారి విజయ క్రిష్ణ తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల నోటిఫికేషన్, సభ్యత్వ లిస్టు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

# సక్కుబాయి పార్థివదేహానికి నివాళులర్పించిన కరస్పాండెంట్ తౌర్ర విష్ణు



**ఆత్మకూరు (ఎం), సెప్టెంబర్ 01, (వార్త వేదిక సూర్య) :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని సరస్వతి విద్యాలయం ఉపాధ్యాయులు ఉపేంద్ర తల్లి, రిటైర్డ్ అంగన్‌వాడీ ఉద్యోగి సక్కుబాయి మృతి చెందారు. మరణవార్త తెలుసుకున్న ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాలయం కరస్పాండెంట్ తౌర్ర విష్ణు శనివారం సక్కుబాయి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా తౌర్ర విష్ణు మాట్లాడుతూ, సక్కుబాయి మరణవార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ ఉద్యోగిగా సమాజానికి, కేంద్రానికి ఆమె అందించిన సేవలు అభినందనీయమని కొనియాడారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సరస్వతి విద్యాలయం ఉపాధ్యాయులు, మృతురాలి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలకు అవార్డు ప్రధానం



**మోత్కూరు, సెప్టెంబర్ 01 ( వార్త వేదిక సూర్య);** మండలంలోని రాగిబావి గ్రామానికి చెందిన జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్న జక్కుల రాము యాదవ్ ప్రజలకు సేవ చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి సేవా రత్న అవార్డును శ్రీ వాగ్దేవి వాద్య సంగీత కళా నృత్య సంస్కృతి సంస్థ ఆర్గనైజర్ బి నాగేంద్ర యాదవ్ చేతుల మీదుగా అందుకున్నారు. మంగళవారం హైదరాబాద్ లోని చిక్కడపల్లి స్వర సప్త సంగీత నృత్య సమ్మేళనం, త్యాగరాయ గానసభను నిర్వహించారు. ఈ సందర్భంగా రాము యాదవ్ మాట్లాడుతూ తాను ప్రజల సేవ చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించడంతోపాటు కళా నృత్య సంస్కృతి సంస్థ నిర్వాహకులు ప్రత్యేకంగా ఆహ్వానించి అవార్డు అందజేసినట్లు రాము తెలిపారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- ఎస్సై కుమార స్వామి
- కాటేపల్లిలో అవగాహన సదస్సు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న ఎస్ఐ




**మోటకొండూరు, సెప్టెంబరు 1(వార్త వేధిక సూర్య):–** రోజు రోజుకూ పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మోటకొండూరు ఎస్సై కుమారస్వామి సూచించారు. మంగళవారం మండలంలోని కాటేపల్లి గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో గ్రామస్తులకు 'సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు'ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కుమారస్వామి మాట్లాడుత ూ.. స్మార్ట్‌ఫోన్ల వినియోగం పెరిగిన నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు కొత్త పుంతలు తొక్కుతున్నారని హెచ్చరించారు. గుర్తు తెలియని నంబర్ల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, వాట్సాప్ లింక్‌లకు స్పందించవద్దని సూచించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ, ఆధార్, పాన్ కార్డు వివరాలను ఎవరికీ చెప్పకూడదన్నారు. లాట రీలు తగిలాయని, తక్కువ ధరకు వస్తువులు ఇస్తామని వచ్చే ఆన్‌లైన్ ప్రకటనలు నమ్మి మోసపోవద్దని స్పష్టం చేశారు. ఒకవేళ ఎవరైనా సైబర్ నేరగాళ్ల బారినపడి డబ్బులు కోల్పోతే, వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930 కి కాల్ చేయాలని లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎంత త్వరగా ఫిర్యాదు చేస్తే, పోయిన డబ్బును తిరిగి రికవరీ చేసే అవకాశం అంత ఎక్కువగా ఉంటుందని వివరించారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు తమ తల్లిదండ్రులకు, చుట్టుపక్కల వారికి ఈ సైబర్ మోసాలపై అవగాహన కల్పించాలని ఎస్సై కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీసు సిబ్బంది మరియు గ్రామస్తులు , యువత ,పాల్గొన్నారు.

# స్నేహితునికి ఆర్థిక సహాయం అందజేత



**మోత్కూరు, సెప్టెంబర్ 01 ( వార్త వేదిక సూర్య):** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మోత్కూరు పట్టణానికి చెందిన ఫోటోగ్రాఫర్ వహీద్ త్రీవంగా గాయపడ్డారు. వహీద్ గాయపడ్డ విషయాన్ని తెలుసుకొని మంగళవారం ఫోటో, వీడియో గ్రాఫర్స్ యూనియన్ మండల నాయకులు ఆయనను పరామర్శించారు. అనంతరం 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షులు కోమటి జనార్దన్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఫోటో, వీడియో గ్రాఫర్స్ ఏలాంటి ప్రమాదాలు చోటుచేసుకున్న , ఏదైనా ఫంక్షన్ జరిగినచో మండల ఫోటోగ్రాఫర్ యూనియన్ పక్షాన 5000 రూపాయలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి అమరావతి వెంకటేశ్వర్లు, మాజీ అధ్యక్షులు గుండు శ్రీను, వేమన వీరస్వామి, నాయకులు పెండెం మహేష్, కూరెళ్ళ విష్ణు,గోడిశాల రమేష్, ఎండి అస్లాం, పులకరపు వేణు, పందుల ప్రవీణ్, ఉప్పల రాజశేఖర్,సాయి,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ కార్యాలయంపై దాడి.. కాంగ్రెస్ అసహనానికి పరాకాష్ట



**మోత్కూరు, సెప్టెంబర్ 01 ( వార్త వేదిక సూర్య):** ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్న కాంగ్రెస్ పార్టీ విధానాలపై ప్రశ్నిస్తున్న బిజెపి నాయకులపై యూత్ కాంగ్రెస్ నాయకులు దాడులు చేయ డమే కాకుండా నల్లగొండ జిల్లా కేంద్రంలో భాజపా కార్యాలయంపై నల్లరంగు పూయడాన్ని త్రీవంగా ఖండించినట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని ముశిపట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత నాయకుల మధ్య పంచాయతీలు,కుమ్ములాట ప్రజా సమస్యలను ,కప్పిపుచ్చుకునేందుకే బీజేపీ కార్యాలయంపై దాడులకు పాల్పడు తున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యలను వెలికి తీస్తున్న తమ నేతలను వాటి నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు బీజేపీ కార్యాల యంపై దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీ అసహనానికి, అవివేకా నికి పరాకాష్ట అని విమర్శించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్షంపై భౌతిక దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. దాడులతో బీజేపీని భయపెట్టలేరని, ప్రజా సమస్య లపై బీజేపీ చేస్తున్న పోరాటాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆపలేరని స్పష్టం చేశారు. నల్లగొండలో బీజేపీ కార్యాలయంపై దాడికి పాల్పడిన వారిని గుర్తించి, వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను మురళీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు జితేందర్ రెడ్డి, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు భీమిడి తిరుమల్ రెడ్డి,ఇటికాల పాండురంగాచారి తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పై అవాకులు చెవాకులు పేలితే సహించం



**మోత్కూరు, సెప్టెంబర్ 01 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మలి దశ ఉద్యమానికి నాయకత్వం చేసి రాష్ట్రాన్ని సాధించిన బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవాకులు, చేవాకులు పేలితే సహించేది లేదని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి మూడేళ్ళు కావోస్తున్న వారు చేసిన అభివృద్ధి చెప్పకుండా ప్రతిపక్షంగా ప్రశ్నించే తమ నేతలపై ఇష్టానుసారంగా మాట్లాడడం ముఖ్యమంత్రికి తగదన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పోన్నెబోయిన రమేష్,పట్టణ అధ్యక్ష ,కార్యదర్శులు జంగ శ్రీనివాస్,గజ్జి మల్లేశం, రైతుబంధు మాజీ మండల అధ్యక్షులు కొండ సోమల్లు, మండల బీసీ సెల్ అధ్యక్షులు పానుగుళ్ళ విష్ణుమూర్తి పాల్గొన్నారు.

# ఇంటింటికీ మొక్కల పంపిణీ



**మోత్కూరు, సెప్టెంబర్ 01 ( వార్త వేదిక సూర్య):** పచ్చదనం పెంపొందించడంతోపాటు పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ఎంతో దోహదపడతాయని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవాలలో భాగంగా మంగళవారం 6వ,వార్డులో ఇంటింటికీ మొక్కలను ఆమె పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ గోలుకొండ నర్సయ్య,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 105 ॥ బుధవారం సెప్టెంబర్, 2, 2026 ॥



# యాదాద్రి భువనగిరి

# భువనగిరిలో బీజేపీ, కాంగ్రెస్ శ్రేణుల మధ్య ఘర్షణ

**- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి ఆరోపణలు.. ఇరువర్గాల మధ్య రాళ్ల దాడి**

**భువనగిరి, సెప్టెంబర్ 1, వార్త వేదిక సూర్య**
భువనగిరి పట్టణంలో బీజేపీ, కాంగ్రెస్ శ్రేణుల మధ్య ఘర్షణ చోటుచేసుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి క్యాంపు కార్యాలయంపై బీజేపీ నాయకులు, కార్యకర్తలు దాడికి పాల్పడినట్లు కాంగ్రెస్ శ్రేణులు ఆరోపించాయి. ఈ ఘటనలో ఎమ్మెల్యే ఫ్లెక్సీపై నల్లరంగు పూయడంతో పాటు క్యాంపు కార్యాలయం వద్ద ఉన్న పూల కుండీలు, అద్దాలు ధ్వంసమైనట్లు సమాచారం. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీజేపీ కార్యాలయం వైపు వెళ్లడంతో ఇరువర్గాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి.



ఈ సందర్భంగా ఇరుపార్టీల నాయకులు, కార్యకర్తలు పోటాపోటీగా నినాదాలు చేసుకున్నారు.



పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఇరువర్గాల మధ్య పరస్పరం రాళ్లు రువ్వుకున్నట్లు సమాచారం. దీంతో పోలీసులు పెద్ద సంఖ్యలో ఘటనాస్థలికి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. పోలీసుల జోక్యంతో పరిస్థితి అదుపులోకి వచ్చినప్పటికీ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా భువనగిరి పట్టణంలో పోలీసు బందోబస్తు కొనసాగిస్తున్నారు. ఘర్షణకు దారితీసిన కారణాలు, నష్టం, కేసుల వివరాలపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.



## జడ్పీహెచ్ఎస్ జలాల్పూర్‌లో విద్యార్థులకు స్కూల్ డైరీల పంపిణీ



**బొమ్మలరామారం , సెప్టెంబర్ 01 ( వార్త వేదిక సూర్య):** బొమ్మలరామారం మండలంలోని జడ్పీహెచ్ఎస్ జలాల్పూర్ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు స్కూల్ డైరీల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కస్తుల స్వప్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరికొండ శ్రీనివాసరాజు సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కీసరలోని రుషి హాస్పిటల్స్ వారు రూ.10,000 విలువైన స్కూల్ డైరీలను పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు.విద్యార్థులకు స్కూల్ డైరీలను అందించి, విద్యాభివృద్ధికి సహకరించినందుకు రుషి హాస్పిటల్స్, కీసరకు చెందిన డాక్టర్ రుషిని పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి రుషి హాస్పిటల్స్ అందించిన సహకారాన్ని ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజ్‌కుమార్, స్వామి, మంజుల, శ్రీశైలం, లక్ష్మమ్మ, వీరేశం, శ్రీలత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## 1000 రోజుల కాంగ్రెస్ పరిపాలనలో ప్రజల నుంచి విశేష స్పందన

**మోత్కూరు, సెప్టెంబర్ 01 ( వార్త వేదిక సూర్య):** కాంగ్రెస్ పార్టీ అధికారంకు వచ్చి నేటికి పూర్తయిందని, తమ పరిపాలనలో ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాచకొండ బాలరాజు గౌడ్ అన్నారు. రైతులకు రుణమాఫీ,ఆర్థిక ఊరట, అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షల పెంపు, రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ రైతు భరోసా ద్వారా ఎకరానికి 12000 రూపాయలు చొప్పున అందించడంతో ఇందిరమ్మ ఇళ్ల,పేదలకు సొంతింటి కల చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వ దిశగా రాష్ట్రంలో అన్ని గ్రామాలలో ఇళ్లను మంజూరు చేసిందని మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సంక్షేమంలో దూసుకెళ్తున్న కాంగ్రెస్ పార్టీని జీర్ణించుకోలేక కొన్ని రాజకీయ పార్టీలు తమ నేతలపై తప్పుడు విమర్శలు చేయడంతో పాటు కాంగ్రెస్ కార్యాలయాలపై దాడులు చేయడం సరైన నిర్ణయం కాదన్నారు.

## భువనగిరి మున్సిపాలిటీలో సిబ్బంది కరువు

**కార్మికుడి అవతారం ఎత్తిన కౌన్సిలర్ నా కొట్టి నాగేష్**



**భువనగిరి, సెప్టెంబర్ 1 వార్త వేదిక సూర్య** భువనగిరి మున్సిపాలిటీలో పారిశుధ్య సిబ్బంది కొరతతో ప్రజా ప్రతినిధులే పారిశుధ్య పనులు చేపట్టాల్సిన పరిస్థితి నెలకొంది. మున్సిపాలిటీ పరిధిలోని 33వ వార్డులో గత 12 రోజులుగా పారిశుధ్య సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో, వార్డులోని మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తను కౌన్సిలర్ నాకోటి నగేష్ స్వయంగా తొలగించారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు కౌన్సిలర్ స్వయంగా మోరీలోకి దిగి చెత్తను తొలగించడం స్థానికుల దృష్టిని ఆకర్షించింది. పారిశుధ్య సిబ్బంది కొరత కారణంగా వార్డులో పారిశుధ్య నిర్వహణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మున్సిపాలిటీ అధికారులు స్పందించి 33వ వార్డుకు తగినంత పారిశుధ్య సిబ్బందిని కేటాయించి, పారిశుధ్య సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజారోగ్యానికి సంబంధించిన పారిశుధ్య వ్యవస్థపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొంటున్నారు.




## బీజేపీ కార్యాలయంపై దాడి ఆరోపణలు.. ప్రధాన రహదారిపై ఆందోళన



**భువనగిరి, సెప్టెంబర్ 1, వార్త వేదిక సూర్య** భువనగిరి పట్టణంలో బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి పాల్పడ్డారంటూ బీజేపీ శ్రేణులు ఆందోళనకు దిగారు. దాడిని నిరసిస్తూ పార్టీ నాయకులు, కార్యకర్తలు పట్టణంలోని ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. దీంతో కొద్దిసేపు రహదారిపై ఉద్రిక్త పరిస్థితులు నెలకొని, వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. తమ పార్టీ కార్యాలయంపై దాడికి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి, వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ విభేదాలను దాడులు, విధ్వంసాలకు దారితీయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. రాజకీయంగా తమను ఎదుర్కోలేకనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పార్టీ కార్యాలయాలు, నాయకులు, కార్యకర్తలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని పేర్కొన్నారు. ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. బీజేపీ శ్రేణుల ఆందోళనకు సంబంధించిన సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బలరాం. పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మహనీయుల విగ్రహాల వద్ద పార్టీల ఫ్లెక్సిలు తోరణాలు కట్టకుండా చర్యలు తీసుకోవాలి

**అదనపు కలెక్టరు భాస్కర్ రావుకు**

**కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్ వినతి**



**భువనగిరి టౌన్ సెప్టెంబర్ 01, వార్త వేదిక సూర్య** భువనగిరి పట్టణంలో బాబా సాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రాం మరియు జ్యోతిబా పూలే విగ్రహాల వద్ద పలు రాజకీయ పార్టీలకు సంబందించిన తోరణాలు మరియు ఫ్లెక్సిలు ఏర్పాటు చేసి వారిని అగౌరపరుస్తున్నారని, అలాంటి వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేసేలా మళ్ళీ ఏ పార్టీ వారు కూడా పెట్టకుండా బోర్డు ఏర్పాటు చేయాలని లేఖ ద్వారా అదనపు కలెక్టరు భాస్కర్ రావు కు కోరడం జరిగింది. అదనపు కలెక్టరు వెంటనే సంబంధిత అధికారులకు తగు చర్యల నిమిత్తం ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

## రామన్నపేట లేబర్ కార్యాలయంలో పెండింగ్ క్లైములను పూర్తి చేయాలి

**- అధికారుల నిర్లక్ష్యం కార్మికులకు శాపం**



**రామన్నపేటలి సెప్టెంబర్ 1 (వార్త వేదిక సూర్య)** ఈ నెల 10న పూర్తి చేయకపోతే సహాయ కార్మిక కార్యాలయాన్ని ముట్టడిస్తాం

గొరిగే సోములు గత రెండున్నర సంవత్సరాలుగా రామన్నపేట సహాయ కార్మిక కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న క్లైములను వెంటనే పూర్తి చేసి కార్మికులకు న్యాయం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గొరిగే సోములు డిమాండ్ చేశారు.మంగళవారం రామన్నపేటలోని సీఐటీయూ కార్యాలయంలో జరిగిన భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భవన నిర్మాణ కార్మికులు తమ సంక్షేమం కోసం ప్రభుత్వానికి చెల్లిస్తున్న సంక్షేమ నిధుల నుంచి అందాల్సిన పథకాల ప్రయోజనాల కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ, అనేక క్లైములు రామన్నపేట సహాయ కార్మిక కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. గత రెండున్నర సంవత్సరాలుగా కార్మికుల వివాహాలు, ప్రసూతి, ప్రమాదాలు, మరణాలు, విద్య తదితర సంక్షేమ పథకాలకు సంబంధించిన క్లైములు సకాలంలో పరిష్కరించకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.పేద భవన నిర్మాణ కార్మికులు తమకు రావాల్సిన ఆర్థిక సహాయం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.పెండింగ్‌లో ఉన్న అన్ని క్లైములను వెంటనే పరిశీలించి, ఎలాంటి జాప్యం లేకుండా పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను పటిష్టంగా అమలు చేసి, అర్హులైన ప్రతి కార్మికుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తే భవన నిర్మాణ కార్మికులను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని గొరిగే సోములు హెచ్చరించారు.ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి బుడ్డ ప్రసాద్,నాయకులు గొరిగే మల్లేష్, నూకల సైదులు, తరీగొప్పుల వెంకట్ రెడ్డి, బక్కిని చెన్నయ్య,వల్లం నాగరాజు,వెంకట్ రావు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంక్షేమ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలిగా భాగ్యలక్ష్మి గౌడ్



**భువనగిరి, సెప్టెంబర్ 1, వార్త వేదిక సూర్య :** తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలిగా అంతటి భాగ్యలక్ష్మి గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం కేంద్ర కార్యాలయంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గట్టు రామచంద్ర రావు చేతుల మీదుగా ఆమె నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ గౌడ మహిళల అభ్యున్నతి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. గౌడ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.గౌడ యువతులకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు మహిళలు సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో మరింత అభివృద్ధి సాధించేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.తనకు జిల్లా మహిళా అధ్యక్షురాలి బాధ్యతలు అప్పగించిన తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపకులు గట్టు రామచంద్ర రావు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నర్సింగ్ యమున గౌడ్, యువజన అధ్యక్షుడు మల్కాపురి శ్రీకాంత్ గౌడ్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గండి వీరేందర్ గౌడ్‌తో పాటు రాష్ట్ర, జిల్లా గౌడ సంఘం పెద్దలకు భాగ్యలక్ష్మి గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్ ఐ ఆర్ ఫామ్స్ 9వ తారీకు వరకు బిఎల్ఓలకు అందజేయగలరు

**- మహమ్మద్ జమీరోద్దీన్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు**



**రామన్నపేట సెప్టెంబర్ 01: (వార్త వేదిక సూర్య )**
రామన్నపేట మండలం విజ్ఞాన వర్ధిని ఐటిఐ నందు ఎస్ ఐ ఆర్ ఫామ్స్ నోటీసు వచ్చిన వారికి అందజేసిన రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జమీరోద్దీన్ వారు మాట్లాడుతూ ఎస్ ఐ ఆర్ ఫామ్స్ నింపి అందులో ఈయబడిన ఏదైనా గుర్తింపుకు సంబంధించినది జిరాక్స్ కాపీ జతచేసి ఈనెల తొమ్మిదవ తేదీ వరకు బి ఎల్ ఓ అందజేయగలరని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వనం చంద్రశేఖర్,మహమ్మద్ కరీం,ఎండి మన్నాన్,అక్కనేపల్లి జయకృష్ణ, తావ సంతోష్,ఎం కె. రాహుల్,నంగునూరు విజయ్,బి ఎల్ ఓ లు కవిత,పుష్ప పాల్గొన్నారు

భువనగిరిలో బీజేపీ, కాంగ్రెస్ శ్రేణుల మధ్య ఘర్షణ

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి ఆరోపణలు.. ఇరువర్గాల మధ్య రాళ్ల దాడి



**భువనగిరి, సెప్టెంబర్ 1, వార్త వేదిక సూర్య :** భువనగిరి పట్టణంలో బీజేపీ, కాంగ్రెస్ శ్రేణుల మధ్య ఘర్షణ చోటుచేసుకోవడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి క్యాంపు కార్యాలయంపై బీజేపీ నాయకులు, కార్యకర్తలు దాడికి పాల్పడినట్లు కాంగ్రెస్ శ్రేణులు ఆరోపించాయి.ఈ ఘటనలో ఎమ్మెల్యే ఫ్లెక్సీపై నల్లరంగు పూయడంతో పాటు క్యాంపు కార్యాలయం వద్ద ఉన్న పూల కుండీలు, అద్దాలు ధ్వంసమైనట్లు సమాచారం. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీజేపీ కార్యాలయం వైపు వెళ్లడంతో ఇరువర్గాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి.సందర్భంగా ఇరుపార్టీల నాయకులు, కార్యకర్తలు పోటాపోటీగా నినాదాలు చేసుకున్నారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఇరువర్గాల మధ్య పరస్పరం రాళ్లు రువ్వుకున్నట్లు సమాచారం. దీంతో పోలీసులు పెద్ద సంఖ్యలో ఘటనాస్థలికి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు.పోలీసుల జోక్యంతో పరిస్థితి అదుపులోకి వచ్చినప్పటికీ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా భువనగిరి పట్టణంలో పోలీసు బందోబస్తు కొనసాగిస్తున్నారు. ఘర్షణకు దారితీసిన కారణాలు, నష్టం, కేసుల వివరాలపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

పదవీ విరమణ శుభాకాంక్షలు




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**